

ప్రజా న్యూస్

— నెట్‌వర్క్ —

నిజం.. సమాజం.. ప్రజా కోసం.. || తెలుగు దినపత్రిక ||



తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక : 184,చీఫ్ ఎడిటర్ : వి.శివ కృష్ణ, వెల : 02,శనివారం, తేదీ : 07-11-2026

పార్లమెంటుకు రండి చర్చిద్దాం.. రాహుల్‌కు అమిత్ షా సవాల్!

- పార్లమెంటులో చర్చకు రావాలని రాహుల్‌కు అమిత్ షా సవాల్
- ఎస్ఐఆర్‌పై ప్రత్యేక సమావేశాలకు సిద్ధమని ప్రకటన
- ఎస్ఐఆర్ జరగక ముందు కూడా ఎన్నికల్లో ఓడిపోయారంటూ విమర్శ
- పార్లమెంటును అడ్డుకుంటున్నారని కాంగ్రెస్‌పై ఆరోపణ



ప్రధాని నరేంద్ర మోదీతో చర్చకు సిద్ధమంటూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సవాల్ విసరడంపై మిగతా 2లో

మోదీ దేశద్రోహి.. ఐదు నిమిషాల్లో నిరూపిస్తా

- కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీకి బహిరంగంగా సవాలు విసిరారు.
- కేవలం ఐదు నిమిషాల్లోనే ప్రధానమంత్రి ఒక దేశద్రోహి అని నిరూపించగలనని తేల్చిచెప్పారు.
- "మోదీజీ.. అదానీకి చెందిన ఎన్డీటీవీ వేదికపైనే మనం చర్చిద్దాం రండి.



న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీకి బహిరంగంగా సవాలు విసిరారు. కేవలం ఐదు నిమిషాల్లోనే ప్రధానమంత్రి ఒక దేశద్రోహి మిగతా 2లో

"సాయన్న పేరులోనే సాయముందిరా!"..
పార్టీ సన్నాహక గీతం పంచుకున్న విజయసాయిరెడ్డి



- వైసీపీకి రాజీనామా చేసి, సొంత పార్టీ ఏర్పాటు చేస్తున్న విజయసాయిరెడ్డి
- నవంబరు 11న పార్టీ పేరు ప్రకటించనున్న వైనం
- సన్నాహక గీతంతో పార్టీ ఏర్పాటు ప్రక్రియ ముమ్మరం
- వైసీపీకి రాజీనామా చేసి సొంత రాజకీయ పార్టీ ఏర్పాటుకు సిద్ధమైన రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి, తన పార్టీ విషయంలో కీలక అడుగు ముందుకేశారు.

వైసీపీకి రాజీనామా చేసి సొంత రాజకీయ పార్టీ ఏర్పాటుకు సిద్ధమైన రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి, తన పార్టీ విషయంలో కీలక అడుగు ముందుకేశారు. పార్టీ పేరును అధికారికంగా ప్రకటించక ముందే, మిగతా 2లో

- కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన.. అభివృద్ధి పనులపై ఫోకస్
- ఈ ఏడాది దీపావళి వేడుకలను 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' పేరుతో వినూత్నంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది.
- ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కల నెరవేరిన లబ్ధిదారుల ఇళ్లలో దీపాలు వెలిగించి వారితో కలిసి పండుగ జరుపుకోవాలని సంకల్పించింది.
- ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పాల్గొననున్నట్లు వెల్లడించారు.
- ఈ మేరకు గురువారం సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.
- పేదల సొంతింటి కల సాకారమైన వేళ ఈ దీపావళి సందర్భంగా తాను ఇందిరమ్మ ఇంటికి వెళ్లి లబ్ధిదారులతో కలిసి పండుగ జరుపుకోనున్నట్లు తెలిపారు.
- రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు కూడా ఇందిరమ్మ ఇళ్లకు వెళ్లి లబ్ధిదారులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొనాలని కోరారు.

ఇందిరమ్మ ఇంటిలో రేవంత్ రెడ్డి
దీపావళి వేడుక

'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి'



ఈ ఏడాది దీపావళి వేడుకలను 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' పేరుతో వినూత్నంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కల నెరవేరిన లబ్ధిదారుల ఇళ్లలో దీపాలు వెలిగించి వారితో కలిసి పండుగ జరుపుకోవాలని సంకల్పించింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పాల్గొననున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు గురువారం సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. పేదల సొంతింటి కల సాకారమైన వేళ ఈ దీపావళి సందర్భంగా తాను ఇందిరమ్మ ఇంటికి వెళ్లి లబ్ధిదారులతో కలిసి పండుగ జరుపుకోనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు కూడా ఇందిరమ్మ ఇళ్లకు వెళ్లి లబ్ధిదారులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొనాలని కోరారు. మిగతా 2లో

ఓయూ బోధనేతర సిబ్బంది డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి



- తెలంగాణ సమాజానికి గుండెకాయ వంటి చారిత్రక ఉస్మానియా విశ్వవిద్యాలయంలో దశాబ్దాలుగా సేవలందిస్తున్న బోధనేతర సిబ్బంది తమ న్యాయమైన హక్కుల కోసం రోడ్డెక్కాల్సి రావడం అత్యంత బాధాకరమని, వారి న్యాయమైన డిమాండ్లకు భారతీయ జనతా పార్టీ పూర్తి సంఘీభావం ప్రకటిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు.
- ఓయూ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ఎదుట ఓపీఎస్ అమలు, సర్వీసుల క్రమబద్ధీకరణ, హెల్త్ కేర్ బెనిఫిట్స్ తదితర డిమాండ్లతో నిరసన తెలుపుతున్న నాన్ టీచింగ్, టెక్నికల్, టైమ్ స్కేల్, కాంట్రాక్ట్ సిబ్బంది సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు.

తెలంగాణ సమాజానికి గుండెకాయ వంటి చారిత్రక ఉస్మానియా విశ్వవిద్యాలయంలో దశాబ్దాలుగా సేవలందిస్తున్న బోధనేతర సిబ్బంది తమ న్యాయమైన హక్కుల కోసం రోడ్డెక్కాల్సి రావడం అత్యంత బాధాకరమని, వారి న్యాయమైన డిమాండ్లకు భారతీయ జనతా పార్టీ పూర్తి సంఘీభావం ప్రకటిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. ఓయూ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ఎదుట ఓపీఎస్ అమలు, సర్వీసుల క్రమబద్ధీకరణ, మిగతా 2లో

కొరియా గ్రామాల్లో ఒడిశా పోలీసుల వేధింపులు..
మంత్రి సంధ్యారాణి తీవ్ర ఆగ్రహం

ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో మళ్ళీ ఉద్రిక్తత

- గిరిజనులపై దాడులు చేస్తే సహించబోమన్న మంత్రి సంధ్యారాణి
- సీఎం చంద్రబాబు కొరియాపై ప్రత్యేక దృష్టి సారించారని వెల్లడి
- కొరియా గ్రూప్ గ్రామాలలో ఒరిస్సా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు.
- కొరియా 29 గ్రామాల్లో ఒడిశా అధికారులు, పోలీసులు ఆగడాలు ఎక్కువైపోయాయన్నారు.



కొరియా గ్రూప్ గ్రామాలలో ఒరిస్సా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఓటేయటానికి వెళుతున్న గిరిజనులకు వేధింపులకు గురిచేస్తున్నారు. ఆంధ్రా - ఒరిస్సా సరిహద్దు సమస్య ఉన్న కొరియా గ్రామాలలో మంత్రి సంధ్యారాణి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మిగతా 2లో

'ఆర్ఆర్ ట్యాక్స్' నిజమే అయితే చర్యలేవి?
మోదీ, షాలకు కేటీఆర్ ప్రశ్న



ఆర్ఆర్ ట్యాక్స్‌పై కేటీఆర్ మరోసారి విమర్శలు

చదరపు అడుగుకు రూ.200 వసూలు చేస్తున్నారని ఆరోపణ

బిల్డర్లు, డెవలపర్లకు విషయం తెలుసన్న కేటీఆర్

విమర్శలు చేస్తున్న కేంద్రం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్న

తెలంగాణ రాజకీయాల్లో 'ఆర్ఆర్ ట్యాక్స్' వ్యవహారాన్ని మరోసారి తెరపైకి తెచ్చారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఈ అంశంపై మిగతా 2లో

"చంద్రబాబు హయాంలో ఆంధ్రప్రదేశ్ ఫర్ సేల్‌గా మారిపోయింది"

ఇవి ఎలక్షన్లా?..సెలెక్షన్లా?

- ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ప్రక్రియపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు.
- ప్రజాస్వామ్యాన్ని శకుని మాయ పాచికల్లా అధికార దుర్వినియోగంతో అపహాస్యం చేస్తున్నారని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు



ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ప్రక్రియపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని శకుని మాయ మిగతా 2లో

'ఇదే రాష్ట్రంలో మళ్ళీ ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలక్షన్స్ జరుగుతాయి'



- ప్రస్తుతం అప్రజాస్వామికంలో ఉన్న ప్రజలు.. మళ్లీ ప్రజాస్వామ్యం వర్ధిల్లే రోజులు దగ్గర్లోనే చూస్తారని మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ స్పష్టం చేశారు.
- అరచేతిని అడ్డుపెట్టి ఎక్కువ కాలం సూర్యకాంతిని ఆపలేరనేది జగమెరిగిన సత్యమన్నారు వంశీ.

కృష్ణాజిల్లా: ప్రస్తుతం అప్రజాస్వామికంలో ఉన్న ప్రజలు.. మళ్లీ ప్రజాస్వామ్యం వర్ధిల్లే రోజులు దగ్గర్లోనే చూస్తారని మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ స్పష్టం చేశారు. అరచేతిని అడ్డుపెట్టి ఎక్కువ కాలం సూర్యకాంతిని ఆపలేరనేది జగమెరిగిన సత్యమన్నారు వంశీ. 2024 ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి మిగతా 2లో

- 94 శాతం స్ట్రైక్‌రేట్‌ను దాటాలి.. పరిషత్ ఎన్నికలకు సీఎం చంద్రబాబు కొత్త టార్గెట్
- పోలింగ్ సజావుగా జరిగేలా సహకరించాలి
- పరిషత్ ఎన్నికల్లో కూటమి భారీ విజయానికి కృషి చేయాలన్న సీఎం చంద్రబాబు
- విభేదాలు పక్కనపెట్టి సమన్వయంతో పనిచేయాలని నేతలకు సూచన
- రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ పోలింగ్
- ఈ నెల 7వ తేదీన ఓట్ల లెక్కింపు
- రాష్ట్రంలో జరుగుతున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.
- ఇటీవల ముగిసిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలను మించి, పరిషత్ ఎన్నికల్లో అద్భుత విజయం సాధించాలని ఆయన దిశానిర్దేశం చేశారు
- బుధవారం మూడు పార్టీల ముఖ్య నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు.
- స్థానిక స్థాయిలో ఏవైనా అభిప్రాయ భేదాలు ఉంటే వాటిని పక్కనపెట్టి, కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని చంద్రబాబు సూచించారు.

మున్సిపల్ ఫలితాలను మించిన
విజయం సాధించాలి

94 శాతం స్ట్రైక్‌రేట్‌ను దాటాలి..



రాష్ట్రంలో జరుగుతున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఇటీవల ముగిసిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలను మించి, మిగతా 2లో

రాప్తాడు బాధితురాలికి శస్త్రచికిత్స విజయవంతం



- రాప్తాడు ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడి బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలు ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.
- బాధితురాలికి వైద్యులు అందిస్తున్న చికిత్స సత్ఫలితాలను ఇస్తోందని, ఆమె ఆరోగ్య పరిస్థితిలో ఆశాజనకమైన మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు.

పార్లమెంటుకు రండి చర్చిద్దాం.. రాహుల్‌కు అమిత్ షా సవాల్!

కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. వీధుల్లో కాకుండా పార్లమెంటులో చర్చకు రావాలని సూచించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించడానికి కూడా సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.హర్యానాలోని కర్నాల్‌లో గురువారం జరిగిన బహిరంగ సభలో అమిత్ షా మాట్లాడుతూ.. ప్రధాని మోదీతో చర్చ కావాలంటే ఆయనకు లేఖ రాయాలని రాహుల్‌కు సూచించారు. ఎస్ఐఆర్‌పై చర్చించేందుకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తామని, పార్లమెంటుకు వచ్చి తన వాదనలు వినిపించాలని సవాల్ విసిరారు.దేశ వ్యతిరేకులు ఎవరు? విదేశీ శక్తులతో సంబంధాలు ఎవరికి ఉన్నాయి? ఆ సంబంధాల స్వరూపం ఏంటి? అనే అంశాలపై ప్రధాని మోదీతో బహిరంగ చర్చకు సిద్ధమంటూ రాహుల్ గాంధీ నవంబర్ 3న మరోసారి సవాల్ విసిరారు. ఎక్కడైనా, ఏ వేదికపైనైనా చర్చకు సిద్ధమని ఎక్స్‌లో పోస్టు చేశారు. మీడియా, దేశ యువత సమక్షంలో ఈ చర్చ జరగాలని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎస్ఐఆర్‌ను వ్యతిరేకించడాన్ని అమిత్ షా తప్పుబట్టారు. 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో ఎస్ఐఆర్ జరగలేదని, అయినా కాంగ్రెస్ ఓటమి పాలైందని వ్యాఖ్యానించారు. హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లోనూ ఎస్ఐఆర్ లేదని, అయినప్పటికీ కాంగ్రెస్‌కు ఓటమి తప్పలేదని అన్నారు. పార్లమెంటు సమావేశాలను సజావుగా సాగనివ్వకుండా.. బయట సభలు, ఆందోళనలతో గందరగోళం సృష్టిస్తున్నారని విమర్శించారు.వీధుల్లో జనాన్ని సమీకరించి ఆందోళనలు కొనసాగిస్తే బీజేపీ కార్యకర్తలు తగిన సమాధానం చెబుతారని షా హెచ్చరించారు. దేశ ప్రజలు రాహుల్ గాంధీని, కాంగ్రెస్‌ను పదేపదే తిరస్కరిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో నిర్వహించిన సభకు దేశవ్యాప్తంగా 10 లక్షల మందిని పిలిచామని కాంగ్రెస్ చెప్పిందని, అయితే సభా ప్రాంగణం సామర్థ్యం 70 వేల మందేనని, అందులోనూ సగం ఖాళీగా ఉందని ఎద్దేవా చేశారు.ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల వివరాలను కూడా ప్రజలకు వెల్లడించాలని అమిత్ షా డిమాండ్ చేశారు. ఆ వివరాలు తెలుసుకునే హక్కు దేశ ప్రజలకు ఉందని వ్యాఖ్యానించారు.

మోదీ దేశద్రోహి.. ఐదు నిమిషాల్లో నిరూపిస్తా

అని నిరూపించగలనని తేల్చిచెప్పారు. ఈ మేరకు బుధవారం 'ఎక్స్'లో పోస్టుచేశారు. "మోదీజీ.. అదానీకి చెందిన ఎన్డీటీవీ వేదికపైనే మనం చర్చిద్దాం రండి. వేదిక మీదే, తీర్పు ఇచ్చేవారు కూడా మీవాళ్లే. అదానీ అయినా సరే, మోహన్ భాగవత్ అయినా సరే. నరేంద్ర మోదీ ఒక దేశద్రోహి అని కేవలం 5 నిమిషాల్లోనే నిరూపిస్తా" అని రాహుల్ స్పష్టంచేశారు. మోదీకి రాహుల్ సవాలు విసిరిన నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. ఓట్ల దొంగతనంపై దేశం అడుగుతున్న ప్రశ్నలకు సమాధానమిచ్చేందుకు ప్రధానమంత్రి స్వయంగా ముందుకు రావాలని అన్నారు. మోదీ ఇప్పటిదాకా ఒక్కసారి కూడా బహిరంగంగా విలేకరుల సమావేశం నిర్వహించలేదని తప్పుపట్టారు. మోదీ ఇకనైనా ముందుకు రావాలని, ప్రశ్నలను ఎదుర్కోవాలని ఖర్గే చెప్పారు. ఓట్ల దొంగతనానికి ఎందుకు పాల్పడ్డారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాగా, రాహుల్ గాంధీ చేసిన పోస్టుపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తీవ్రంగా స్పందించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరిస్తున్న రాహుల్ గాంధీ బాధ్యతగా మాట్లాడడం నేర్చుకోవాలని హితవు పలికారు. చర్చ కోసం వేదికను ఎంచుకోవాలని ప్రధానమంత్రిని రాహుల్ కోరుతున్నారని, అయితే అలాంటి చర్చకు పార్లమెంట్ అందుబాటులో ఉందని గుర్తుచేశారు. సోషల్ మీడియాలో సవాళ్లు విసురుతున్నప్పుడు చూపిస్తున్న ఉత్సాహాన్ని పార్లమెంట్‌లో చర్చ విషయంలో ఎందుకు చూపించడం లేదని ప్రశ్నించారు. ప్రతిపక్షాల ఆరోపణలపై ప్రభుత్వం స్పందిస్తున్నప్పుడు రాహుల్ గాంధీ, ఆయన పార్టీ సహచరులు పార్లమెంట్ నుండి వాకౌట్ చేసిన సందర్భాలు చాలా ఉన్నాయని తెలిపారు.

"సాయన్న పేరులోనే సాయముందిరా!".. పార్టీ సన్నాహక గీతం పంచుకున్న విజయసాయిరెడ్డి

తన భావజాలాన్ని, లక్ష్యాలను ప్రతిబింబించేలా రూపొందించిన ఒక సన్నాహక గీతాన్ని గురువారం సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. "సాయన్న పేరులోనే సాయముందిరా.. విజయసాయిరెడ్డి అన్న అడుగులోనే విజయముందిరా!" అంటూ సాగే ఈ గీతం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.విజయసాయిరెడ్డి తన కొత్త రాజకీయ పార్టీ పేరును నవంబర్ 11న ప్రకటించనున్నట్లు ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ ప్రకటనకు కొద్దిరోజుల ముందే ఈ పాటను విడుదల చేయడం ద్వారా, ప్రజల్లోకి వెళ్లేందుకు ఆయన వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. తన అనుచరుల్లో, కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకే ఈ గీతాన్ని విడుదల చేసినట్లు తెలుస్తోంది.ఒకప్పుడు వైసీపీలో నంబర్ 2గా, అత్యంత కీలక నేతగా చక్రం తిప్పిన విజయసాయిరెడ్డి ప్రస్థానం అనూహ్య మలుపులు తిరిగింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ తరపున లోక్‌సభకు పోటీ చేసి ఓటమి పాలైన నాటి నుంచి ఆయన పార్టీ కార్యక్రమాలకు, నాయకత్వానికి క్రమంగా దూరం జరుగుతూ వచ్చారు. ఈ పరిణామాల మధ్య పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన ఆయన, ఆ తర్వాత సజ్జల రామకృష్ణారెడ్డిపై తీవ్రమైన ఆరోపణలు చేసి సంచలనం సృష్టించారు.వైసీపీతో బంధం తెంచుకున్న తర్వాత ఆయన ఏదైనా జాతీయ పార్టీలో చేరతారని లేదా మరో ప్రాంతీయ పార్టీలో కీలక పాత్ర పోషిస్తారని విస్తృతంగా ప్రచారం జరిగింది. అయితే, ఆ ఊహాగానాలన్నింటికీ తెరదించుతూ, ఆయన సొంతంగానే రాజకీయ శక్తిగా ఎదిగేందుకు నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే ఇప్పుడు కొత్త పార్టీ ఏర్పాటు దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు.

ఓయూ బోధనేతర సిబ్బంది డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

హెల్త్ కేర్ బెనిఫిట్స్ తదితర డిమాండ్లతో నిరసన తెలుపుతున్న నాన్ టీచింగ్, టెక్నికల్, టైమ్ స్కేల్, కాంట్రాక్ట్ సిబ్బంది సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ.. ఉస్మానియా విశ్వవిద్యాలయంతో తనకు, తన కుటుంబానికి ఉన్న విడదీయరాని అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తాను ఇదే వర్సిటీలో ఎంఏ, ఎల్ఎల్‌బీ పూర్తి చేసి ప్రజా జీవితంలోకి వచ్చానని, తండ్రి ఇక్కడే ప్రొఫెసర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందారని తెలిపారు. సమాజ నిర్మాణానికి అవసరమైన శాస్త్రవేత్తలు, న్యాయవాదులు, మేధావులు, రాజకీయ నాయకులను తీర్చిదిద్దిన ఒక గొప్ప విద్యా కేంద్రంలో పనిచేస్తున్న ఉద్యోగులకు సరైన వేతనాలు, ఉద్యోగ భద్రత, పెన్షన్ సౌకర్యం లేకపోవడం వర్సిటీ పరిపాలన వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు పదేపదే తీర్పులు ఇస్తున్నా, వర్సిటీ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు.25, 30 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో కాలం వెళ్లదీస్తున్న టైమ్ స్కేల్, కాంట్రాక్ట్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయకపోవడం దారుణమన్నారు. ఇతర యూనివర్సిటీల్లో వర్తింపజేస్తున్న ప్రయోజనాలను ఓయూలో ఎందుకు అమలు చేయడం లేదని సూటిగా ప్రశ్నించారు. వర్సిటీ ఖాతాల జప్తు పేరుతో ఏటా ఉద్యోగులకు రావాల్సిన రూ. 1500 ఇంక్రిమెంట్‌ను రద్దు చేసి, పిఎఫ్ పేరుతో వారి ఆర్థిక హక్కులను కాలరాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2001 నుంచి 2004 మధ్య నియమితులైన వారికి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించాలని, 2004 తర్వాతి వారికి సీపీఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎక్కడా లేని విధంగా ప్రవేశపెట్టిన ఎల్ఐసీ లింక్డ్ పెన్షన్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలన్నారు. ఉద్యోగుల మెడికల్ రీయింబర్స్‌మెంట్‌ను రూ. 10 వేల నుంచి రూ. 30 వేలకు పెంచాలని, అన్ని విభాగాల్లో పెండింగ్‌లో ఉన్న అంతర్గత పదోన్నతులు, నోటిఫికేషన్లను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఓయూ పూర్వ విద్యార్థిగా, ఓయూ లా కాలేజీ మాజీ అలూమ్ని ప్రెసిడెంట్‌గా వర్సిటీ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత తనపై ఉందని ఆయన పేర్కొన్నారు.

'ఇదే రాష్ట్రంలో మళ్ళీ ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలక్షన్స్ జరుగుతాయి'

కూటమి అధికారంలోకి వచ్చిందని, మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేసిన చరిత్ర చంద్రబాబుదన్నారు. గురువారం, నవంబర్ 5వ తేదీ గన్నవరం జడ్పీ హైస్కూల్లో పరిషత్ ఎన్నికల ఓటు హక్కు వినియోగించుకున్నవల్లభనేని వంశీ 'సాక్షి'తో మాట్లాడారు. 'ప్రభుత్వం పై ప్రజలు కోపంగా ఉన్నారు చంద్రబాబుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఫలితాలు తేడాగా వస్తాయనే భయం పట్టుకుంది. అందుకే నామినేషన్లు వేయనివ్వలేదు. నామినేషన్లు వేసినవాటిని రిజెక్ట్ చేశారు. డిస్ క్వాలిఫై చేశారు. బూత్ ఏజెంట్లను బయటికి పంపించి .. రిగ్గింగ్ చేసుకున్నారు. ఈ ఎన్నికలు ఎలా జరిగియో చంద్రబాబుకు తెలియదా? అని ప్రశ్నించారు. సర్వసంఘ పరిత్యాగిని.. నేను పొద్దున్నే రెండు ఇడ్లీలు తింటాను అంటాడు. చేసింది మాత్రం ఏమీ లేదు. ప్రజలెవరూ తమకు ఇవి చేయండని చంద్రబాబు, పవన్ ఇంటి కెళ్లి అడగలేదు .ప్రజల వద్దకు చంద్రబాబే వెళ్లి మరీ హామీలు ఇచ్చారు. సంపద సృష్టిస్తా...మా దగ్గర ఒక విద్య ఉంది.. మనసు ఉంటే మార్గం ఉంటుంది... సంపద సృష్టించి అందరికీ పంచుతాం అన్నారు. ముప్పై నెలల పాలనలో ప్రజల కిచ్చిన వాగ్దానీలేవీ నెరవేర్చ లేదు. చంద్రబాబు రాజకీయ జీవితం చివరి దశలో ఉంది. ఎవరికైనా అధికారం శాశ్వతం కాదు. ఎవరైనా ఐదు సంవత్సరాలు టెంపరరీ కస్టోడియన్ మాత్రమే. రాజులు లేరు ...రాచరికాలు లేవు ..శాశ్వత వ్యవస్థ అనేదే లేదు. ప్రజలు తెలివైన వారు. .ఏ టైమ్ కి ఎలా రియాక్ట్ అవ్వాలో వాళ్లకు తెలుసు. సరైన సమయంలో సరైన నిర్ణయం ప్రజలు కచ్చితంగా తీసుకుంటారు'అని స్పష్టం చేశారు.

రాప్తాడు బాధితురాలికి శస్త్రచికిత్స విజయవంతం

రాప్తాడు ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడి బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలు ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. బాధితురాలికి వైద్యులు అందిస్తున్న చికిత్స సత్ఫలితాలను ఇస్తోందని, ఆమె ఆరోగ్య పరిస్థితిలో ఆశాజనకమైన మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు.ముఖ్యంగా బాలిక కుడి భుజానికి నిర్వహించిన శస్త్రచికిత్స విజయవంతం కావడం ఉపశమనం కలిగించే విషయమని పేర్కొన్నారు. ప్రస్తుతం బాధితురాలు మంచం నుంచి లేచి కుర్చీలో కూర్చునే స్థితికి వచ్చిందని.. నిలబడేందుకు, నడిచేందుకూ ఆసక్తి చూపిస్తున్నారని వెల్లడించారు. తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చేరిన బాధితురాలు క్రమంగా కోలుకుంటుండటంతో కుటుంబ సభ్యుల్లోనూ ఆశలు చిగురిస్తున్నాయి. వైద్యుల పర్యవేక్షణలో ఆమెకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు నిరంతరం అందుతున్నాయి.ప్రస్తుతం బాధితురాలు శ్వాసక్రియ, రక్త ప్రసరణ సాధారణ స్థితిలోనే ఉన్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. మరోవైపు బాధితురాలు నోటి ద్వారా ఆహారం తీసుకోవడం కూడా ప్రారంభించారని తెలిపారు. ఇది ఆమె కోలుకునే ప్రక్రియలో సానుకూల పరిణామంగా భావిస్తున్నారు. ప్రస్తుతం ఐవీ ద్వారా అవసరమైన మందులు అందించడంతోపాటు నొప్పి నివారణ చికిత్సను కూడా వైద్యులు కొనసాగిస్తున్నారు.

ఇందిరమ్మ ఇంటిలో రేవంత్ రెడ్డి దీపావళి వేడుక

ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజాప్రతినిధులు భాగస్వాములు కానున్నారు.కాగా, రాష్ట్రంలో అధికార ప్రతిపక్షాల మధ్య రాజకీయం రంజుగా సాగుతున్న వేళ రేవంత్ సర్కార్ దీపావళి వేడుకలను ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో జరుపుకోవాలని నిర్ణయించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. నిజానికి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకం అమలైన తీరును, తమ ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పోలుస్తూ అధికార పార్టీ నేతలు పలు సందర్భాల్లో వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాల్లో మేము ఓట్లు అడగమని అలాగే బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉన్న గ్రామాల్లో బీఆర్ఎస్ ఓట్లు అడగాలని హస్తం పార్టీ ట్రిగ్గర్ చేస్తోంది. ఇటీవల రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదని.. డబుల్ బెడ్‌రూం ఇళ్లు లేని గ్రామాల్లో బీఆర్ఎస్ ఓట్లు అడగకూడదని ఇటీవల కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సవాల్ విసిరారు. సవాళ్లు ప్రతి సవాళ్లు కొనసాగుతున్న ఈ స్కీమ్ విషయంలో ప్రభుత్వం ఏకంగా లబ్ధిదారులతో పండగ జరుపుకోవాలని నిర్ణయించడం వెనుక పేదలకు ఇండ్ల విషయంలో గత బీఆర్ఎస్ వైఫల్యాన్ని ఎత్తిచూపేలా రేవంత్ సర్కార్ మాస్టర్ ప్లాన్ చేస్తోందనే చర్చ జరుగుతోందితెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నవంబరు 7, 8, 9 తేదీల్లో కొడంగల్‌లో పర్యటించనున్నారు. మూడు రోజుల పాటు కొడంగల్ నియోజకవర్గంలో సీఎం వివిధ అ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. రూ.9,053 కోట్లతో 13 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. రూ.46.08 కోట్లతో నిర్మించిన 10 ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవాలకు హాజరుకానున్నారు. నవంబరు 7వ తేదీన హకీంపేటలో మెగా రైతుమేళా, ఇండస్ట్రీయల్ ఎక్స్‌పోను ప్రారంభించనున్నారు. రైతుమేళాలో ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో సీఎం ముఖాముఖి నిర్వహించనున్నారు.పారిశ్రామికవేత్తలతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. నవంబరు 8వ తేదీన స్వయం సహాయక సంఘాల మహిళలతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. లగచర్ల ఇండస్ట్రీయల్ కారిడార్‌లో రూ.81 కోట్లతో ఎకోపామ్ పామాయిల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేయనున్నారు. రూ.5,060 కోట్లతో కొత్వాల్‌గూడ - నాచారం రేడియల్ రోడ్డు -2కు శంకుస్థాపన చేయనున్నారు. రూ.2,100 కోట్లతో ఎంఎన్‌కేఎల్ఐఎస్ రెండో దశ పనులకు శ్రీకారం చుట్టనున్నారు. రూ.1,410 కోట్లతో 223 బీటీ రహదారుల నిర్మాణ పనులను ప్రారంభించనున్నారు. కొడంగల్‌లో రూ.123 కోట్లతో వ్యవసాయ కళాశాల నిర్మాణానికి సంబంధించిన పనులకు శ్రీకారం చుట్టనున్నారు.రూ.118.80 కోట్లతో ఏర్పాటు చేసే 10 తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. కొడంగల్, కోస్గి, మద్దూరులో ఆధునిక బస్టాండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు. పోలీస్ స్టేషన్లు, ఆస్పత్రులు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ప్రారంభోత్సవాలకు హాజరుకానున్నారు. నవంబరు 9వ తేదీన హకీంపేటలో భారీ రైతు బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించనున్నారు. రైతు సభకు 10 జిల్లాల నుంచి సుమారు 50 వేల మంది రైతులు హాజరయ్యేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో తన మూడు రోజుల పర్యటనలో అభివృద్ధి పనులు, వ్యవసాయం, పరిశ్రమలు, మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలబెట్టాలనేదే తమ ప్రయత్నమని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. మూసీ అభివృద్ధి, మెట్రో విస్తరణ, భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామని.. ఇందుకు యాదవ సోదరుల సహకారం ఉండాలని కోరారు. హైదరాబాద్ నగరంలో ఇప్పటి గోల్కొండ కోట ఒకనాటి గొల్లంకొండ అని ప్రస్తావించారు. యాదవ సోదరుల సహకారంతోనే హైదరాబాద్ నగరం ఇంతగా అభివృద్ధి చెందిందని అన్నారు. దేశంలో వివిధ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చిన వారిని యాదవ సోదరులు ఆదరించి అక్కున చేర్చుకున్నారని చెప్పుకొచ్చారు. గతంలో ఏ ముఖ్యమంత్రి సదర్ సమ్మేళనాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించాలనే ఆలోచన చేయలేదని పేర్కొన్నారు.సదర్ సమ్మేళనం నిర్వహణకు తమ ప్రభుత్వంలో రూ.5 కోట్లు మంజూరు చేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు. తెలంగాణలో తాము కులగణన చేసి చూపించామని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వంలో యాదవులకు సముచిత స్థానం కల్పించామని వెల్లడించారు. అనిల్ కుమార్ యాదవ్‌ను రాజ్యసభ సభ్యుడిగా, నవీన్ యాదవ్‌కు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించామని తెలిపారు.

మున్సిపల్ ఫలితాలను మించిన విజయం సాధించాలి

పరిషత్ ఎన్నికల్లో అద్భుత విజయం సాధించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. బుధవారం మూడు పార్టీల ముఖ్య నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. స్థానిక స్థాయిలో ఏవైనా అభిప్రాయ భేదాలు ఉంటే వాటిని పక్కనపెట్టి, కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని చంద్రబాబు సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి 94 శాతం స్ట్రైక్ రేట్ సాధించిందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. గత రెండున్నరేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు, సుపరిపాలనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని అన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, మనం ప్రజలకు అండగా నిలిస్తే వారూ మనకు తోడుంటారని పేర్కొన్నారు.మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా నేడు పరిషత్ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. మొత్తం 7,770 ఎంపీటీసీ, 582 జెడ్పీటీసీ స్థానాలకు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ నెల 7వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ నేత పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పోలింగ్ శాతం ఎంత మాత్రం తగ్గకూడదని కూటమి నేతలు, కేడర్‌కు టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గురువారం ఉదయం ఎన్డీఏ ముఖ్య నేతలు, బూత్ స్థాయి కార్యకర్తలతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. వృద్ధులు, దివ్యాంగులు తదితరులు ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని వారికి దిశానిర్దేశం చేశారు. పరిషత్ ఎన్నికల్లో పోలింగ్ సజావుగా జరిగేలా సహకరించాలని కూటమి కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.పోలింగ్ స్వేచ్ఛాయుత వాతావరణంలో జరగాలని ఆకాంక్షించారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియను అడ్డుకునేలా ఎవరైనా ప్రయత్నిస్తే వెంటే పోలీసుల దృష్టికి తీసుకెళ్లాలని వారికి సూచించారు. గొడ్డలి పార్టీ ఏమైనా అక్రమాలకు పాల్పడితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఓ వేళ ఘర్షణలు చోటు చేసుకుంటే సంయమనం పాటించాలని కూటమి కార్యకర్తలకు సీఎం చంద్రబాబు హితవు పలికారు.ఆంధ్రప్రదేశ్‌లో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. ఈ రోజు ఉదయం 7.00 గంటలకు ప్రారంభమైన పోలింగ్.. సాయంత్రం 5.00 గంటల వరకు కొనసాగనుంది. మొత్తం 582 జడ్పీటీసీ స్థానాలకు 2,169 మంది, 7,767 ఎంపీటీసీ స్థానాలకు 18,843 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. 31,460 పోలింగ్ కేంద్రాల్లో 2.61 కోట్లమంది ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. మరో వైపు ఇప్పటికే జరిగిన పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సత్తా చాటిన సంగతి తెలిసిందే. 'నాంది' ఫౌండేషన్ 28 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంపై స్పందించిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. 28 ఏళ్ల క్రితం తాము ప్రారంభించిన సేవా ప్రయాణం వెనుక ఉన్న అసలైన ఉద్దేశాన్ని ఈ పోస్టు మరోసారి గుర్తు చేసిందని చంద్రబాబు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. 'దివంగత డాక్టర్ కె.అంజిరెడ్డితో కలిసి 28 ఏళ్ల క్రితం నాంది ఫౌండేషన్‌ను ప్రారంభించాం. పీ-4 మోడలే సుస్థిరాభివృద్ధికి మూలం' అని చంద్రబాబు వివరించారు. డాక్టర్ అంజిరెడ్డి ఆశయాలను ఆనంద్ మహీంద్ర, మనోజ్‌కుమార్‌తోపాటు ఫౌండేషన్ బృందం సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తుండటం తనకు ఎంతో గర్వ కారణంగా ఉందన్నారు.

లేఖ రాశారు.గతంలో వచ్చిన 'అర్నబ్' తుపాను నష్టం నుంచి రాష్ట్రం పూర్తిగా కోలుకోకముందే తాజాగా 'మురసు' తుపాను మరోసారి తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని లేఖలో వివరించారు.ఏపీని వరుస తుపాన్లు తీవ్రంగా దెబ్బతీశాయని.. ఈ విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తక్షణ ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు. ఈ మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు సీఎం చంద్రబాబు లేఖ రాశారు.గతంలో వచ్చిన 'అర్నబ్' తుపాను నష్టం నుంచి రాష్ట్రం పూర్తిగా కోలుకోకముందే తాజాగా 'మురసు' తుపాను మరోసారి తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని లేఖలో వివరించారు. వరుస ప్రకృతి విపత్తుల కారణంగా రాష్ట్రంలోని రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా వ్యవసాయ రంగంపై తుపాను ప్రభావం అధికంగా ఉందని వెల్లడించారు. ఇప్పటికే ఒక తుపాను కారణంగా నష్టపోయిన రాష్ట్రానికి మరో తుపాను రూపంలో ఎదురైన విపత్తు ఆర్థికంగా మరింత భారంగా మారిందని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు.మురసు తుపాను కారణంగా రాష్ట్రంలోని ఎనిమిది ప్రభుత్వ శాఖలకు సంబంధించి ప్రాథమికంగా రూ.343.95 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు సీఎం చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు. ఈ మొత్తం నష్టంలో దాదాపు 94 శాతం వ్యవసాయ రంగానిదేనని వెల్లడించారు. తుపాను ప్రభావంతో పంటలు దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, వ్యవసాయ రంగానికి జరిగిన నష్టాన్ని భర్తీ చేయడంతో పాటు బాధిత కుటుంబాలకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని వివరించారు. వరుస తుపాన్లతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా స్పందించాలని, నష్టాన్ని అంచనా వేసి తక్షణమే ఆర్థిక సహాయం విడుదల చేయాలని అమిత్ షాను సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కేంద్రం నుంచి అందే సహాయం బాధిత రైతులకు, ప్రజలకు ఉపశమనం కలిగించడంతో పాటు రాష్ట్రంలో పునరుద్ధరణ, సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు దోహదపడుతుందని లేఖలో పేర్కొన్నారు.రేపు జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి పూర్తిస్థాయిలో విజయం సాధించాలని, అన్ని స్థానాలనూ కైవసం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి సాధించిన ఘన విజయం స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు.

కొఠియా గ్రామాల్లో ఒడిశా పోలీసుల వేధింపులు.. మంత్రి సంధ్యారాణి తీవ్ర ఆగ్రహం

కొఠియా 29 గ్రామాల్లో ఒడిశా అధికారులు, పోలీసులు ఆగడాలు ఎక్కువైపోయాయన్నారు. గిరిజనులపై బెదిరింపులు, దాడులు, కిడ్నాప్‌లకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఎన్నికలు వద్దనుకుంటే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయాలని.. గిరిజనులపై దాడులు చేయడం ఏమిటని ప

సింగూరు ప్రాజెక్టు ఆయకట్టు మరమ్మతులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

- ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీటి నిల్వలను పునరుద్ధరించాలి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి. నరసింహ

సంగారెడ్డి మండలం నవంబర్ 6: ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

సింగూరు ప్రాజెక్టు ఆయకట్టు మరమ్మతు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీటి నిల్వలను పునరుద్ధరించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి. నరసింహ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్టును సిపిఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్, జిల్లా సహాయ కార్యదర్శి రెహమాన్, ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మర్రి శ్రీమాన్‌తో కలిసి ఆయన సందర్శించి ప్రాజెక్టు పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఈ.టి. నరసింహ మాట్లాడుతూ, గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా సింగూరు ప్రాజెక్టు ఆయకట్టు మరమ్మతులు సకాలంలో చేపట్టకపోవడంతో రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. ముందుగానే మరమ్మతులు చేపట్టి ఉంటే ప్రాజెక్టులో అదనంగా సుమారు 15 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉండేదని పేర్కొన్నారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మరమ్మతుల కోసం రూ.35 కోట్లు మంజూరు చేయడం, తొలి విడతగా రూ.16 కోట్లు విడుదల చేయడం హర్షణీయమన్నారు. అయితే పనులు వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై, కాంట్రాక్టర్లపై ఉందన్నారు. సింగూరు ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంత ఆయకట్టుతో పాటు మంజీరా పరివాహక ప్రాంతాలకు కూడా నీరు అందుతుందని, అందువల్ల ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీటి నిల్వలను పునరుద్ధరించడం అత్యంత అవసరమని తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.మరమ్మతు పనుల పురోగతిని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా



కన్వీనర్ గడ్డం కిరణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ దత్తు రెడ్డి, కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘన విజయం సాధించిన కార్పొరేటర్ లను ఘనంగా సత్కరించిన పశ్చిమ స్థానిక ఎన్నికల సమన్వయకర్త దుంగ దేవన్ రాజు..



విశాఖపట్నం,,నవంబర్ 06: ప్రజా న్యూస్ నెట్వర్క్, విశాఖపట్నం స్టాఫ్ రిపోర్టర్, పీ.ఎం. నాయుడు.

ఇటీవల జరిగిన జీవీఎంసీ స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి ఘనవిజయం సాధించిన కూటమి కార్పొరేటర్లు 78 వ వార్డు టిడిపి కార్పొరేటర్ సత్యాల అనురాధ, 80 వ వార్డు జనసేన పార్టీ కార్పొరేటర్ ముప్పిన ధర్మేంద్రను విశాఖ పశ్చిమ స్థానిక ఎన్నికల సమన్వయకర్త, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆంధ్రప్రదేశ్, శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం (జింక్ గాజువాక) ఆలయ ధర్మకర్త, జనసేన పార్టీ 79 వ వార్డు అధ్యక్షులు దుంగ దేవన్ రాజు మరియు వార్డు కమిటీ సభ్యులు శుక్రవారం గౌరవ ప్రదంగా కలిసి శాలువా కప్పి, ఫ్రూట్స్ బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు, ప్రజలకు అందుబాటులో ఉంటూ.. వార్డు అభివృద్ధి చేయాలని.. రాజకీయాల్లో ఉన్నత స్థానాలకు ఎదగాలని.. ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి గొంప శంకర్ యాదవ్, కార్యదర్శులు జె మోహన్ రావు, డి మోహన్ రావు, అభిరామ్, వరుణ్ సోనాధ్,వీర మహిళ ఎన్ శంకరమ్మ , కూటమి నాయకులు, జన సైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర దారి దోపిడీ ముఠా అరెస్ట్

- మహారాష్ట్రకు చెందిన ముగ్గురు నిందితులు పట్టివేత.. మరో నిందితుడి కోసం గాలింపు

- సంగారెడ్డి జిల్లాలో మూడు, కర్ణాటకలో ఒక దారి దోపిడీ కేసులు ఛేదింపు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్


(సంగారెడ్డి మండలం) నవంబర్ 6 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

సంగారెడ్డి జిల్లాలో జాతీయ రహదారి చీఎ-65పై వరుస దారి దోపిడీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను సంగారెడ్డి పోలీసులు అరెస్ట్ చేశారు. మహారాష్ట్రకు చెందిన ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకోగా, మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ తెలిపారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ వివరాలు వెల్లడించారు. ఆయన ఆదేశాల మేరకు సీసీఎస్, జహీరాబాద్ సబ్ డివిజన్, సదాశివపేట పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సీసీటీవీ ఫుటేజీ, సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టారు.ఈ దర్యాప్తులో చిరాగ్‌పల్లి, సదాశివపేట, కోహీర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన మూడు దారి దోపిడీ కేసులతో పాటు కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లా హుమ్నాబాద్‌లో జరిగిన మరో దారి దోపిడీ కేసును ఛేదించారు. ఈ కేసుల్లో మహారాష్ట్రకు చెందిన హసన్ సమీర్ షేక్ (32), సంతోష్ సెగర్ ధగుడు (35), నౌషాద్ జాకీర్ సయ్యద్ (24)లను అరెస్ట్ చేశారు. మరో నిందితుడు రఫీక్ షంషోద్దీన్ షేక్ పరారీలో




ఉండగా, అతని కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు.నిందితులు రాత్రి సమయాల్లో జాతీయ రహదారులపై నిర్మానుష్య ప్రాంతాల్లో నిలిపి ఉంచిన కార్లను లక్ష్యంగా చేసుకొని, నకిలీ తుపాకీ, కత్తులతో ప్రయాణికులను బెదిరించి బంగారు ఆభరణాలు, నగదు దోచుకునేవారని ఎస్పీ వెల్లడించారు. అనంతరం మహారాష్ట్రలోని లాతూర్‌కు వెళ్లి దోచుకున్న బంగారాన్ని విక్రయించేవారని తెలిపారు.నిందితుల నుంచి నీలం రంగు యమహా =15 ద్విచక్రవాహనం, నకిలీ ఎయిర్ పిస్టల్, రెండు కత్తులు, రెండు నల్ల క్యాప్‌లు, మూడు స్వెట్టర్లు, బ్యాగు, రెండు ఆధార్ కార్డులు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రధాన నిందితులపై మహారాష్ట్రలో గతంలోనూ పలు



దొంగతనాలు, దోపిడీ కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు.రాత్రి ప్రయాణాలు చేసేవారు నిర్మానుష్య ప్రాంతాల్లో వాహనాలను నిలిపి ఉంచకుండా పెట్రోల్ బంకులు, హోటళ్లు, ధాబాలు వంటి జనసంచారం ఉన్న సురక్షిత ప్రాంతాల్లోనే ఆపాలని ఎస్పీ సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు సమాచారం అందించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపించినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.ఈ కేసులను సమర్థవంతంగా ఛేదించిన సీసీఎస్, జహీరాబాద్ సబ్ డివిజన్, సదాశివపేట పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ప్రజల భద్రతకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు..

వయసు పెరిగినా తగ్గని ప్రేమ... అడుగులు తడబడినా ఆగని ధైర్యం



హైదరాబాద్ కె శివ కుమార్ నవంబర్ 06 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్):

జీవిత ప్రయాణంలో ఎన్నో కష్టాలు ఎదురైనా ఒకరికొకరు తోడుగా నిలబడటమే నిజమైన ప్రేమకు నిదర్శనం.యవ్వనంలో మొదలైన బంధం వృద్ధాప్యం వరకు కొనసాగడం అదృష్టం. ఒకరి అడుగులో మరొకరు అడుగేస్తూ, కష్టసుఖాల్లో తోడుగా నడవడమే జీవితానికి అసలైన అర్థం.ఈ వృద్ధ దంపతులను చూస్తే ఒక విషయం అర్థమవుతుందిడ ప్రేమకు వయసుతో సంబంధం లేదు, ధైర్యానికి వయసు అడ్డంకి కాదు. శరీరం సహకరించకపోయినా మనసులోని ప్రేమ, ఒకరిపై మరొకరికి ఉన్న నమ్మకం వారిని ముందుకు నడిపిస్తాయినిజమైన ప్రేమ అంటే అందమైన క్షణాల్లో కలిసి ఉండటం కాదుడ కష్టమైన అడుగుల్లో కూడా ఒకరికొకరు అండగా నిలబడటం వయసు మారుతుంది రూపం మారుతుంది కానీ నిజమైన ప్రేమ ఎప్పటికీ మారదు.

దీపావళి పండుగను జాగ్రత్తగా జరుపుకోవాలి. చిలుకూరు ఎస్సై మోహన్ బాబు



చిలుకూరు నవంబర్ 06 (ప్రజా న్యూస్ నెట్ వర్క్ సూరిబాబు)

చిలుకూరు మండల ప్రజలందరూ దీపావళి పండుగను ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవాలని చిలుకూరు ఎస్సై మోహన్ బాబు కోరారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. టపాసులు విక్రయించే దుకాణదారులు తప్పనిసరిగా పోలీస్, అగ్నిమాపక శాఖల నుంచి అనుమతులు పొందాలని, అనుమతులు లేకుండా విక్రయాలు జరిపితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టపాసులు కాల్చేవారు జనసంచారం లేని బహిరంగ ప్రదేశాలను ఎంచుకోవాలని, ఇళ్లు, దుకాణాలు, వాహనాలకు దూరంగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. చిన్నపిల్లలు టపాసులు కాల్చే సమయంలో తల్లిదండ్రులు తప్పనిసరిగా దగ్గరుండి పర్యవేక్షించాలని తెలిపారు. ప్రజలందరూ పోలీసుల సూచనలు, భద్రతా నిబంధనలు పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో, సురక్షితంగా జరుపుకోవాలని చిలుకూరు ఎస్సై మోహన్ బాబు తెలిపారు...ం

మత్తు సామ్రాజ్యం ఆపరేషన్ బ్లాక్ థండర్ సినిమా ట్రైలర్, పోస్టర్ ఆవిష్కరణ

- సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ చేతుల మీదుగా ఆవిష్కరణ

(సంగారెడ్డి మండలం) నవంబర్ 6 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో రూపొందించిన తెలుగు అవగాహన చిత్రం “మత్తు సామ్రాజ్యం ఆపరేషన్ బ్లాక్ థండర్” సినిమా ట్రైలర్ మరియు పోస్టర్‌ను సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమం దీదీపీూా ్రశీశ్రీఅఎవ వ:చీజుఔూ స్టేట్ ఇన్‌చార్జ్ ఝూన్సీ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ గారు దీదీపీూా ్రశీశ్రీఅఎవ వ:చీజుఔూ డైరెక్టర్లు మరియు బృంద సభ్యులను అభినందించారు. ప్రజల్లో సామాజిక బాధ్యత, మాదకద్రవ్యాలపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ సమాజానికి ఉపయోగపడే అవగాహన కార్యక్రమాలను కొనసాగించాలని బృందానికి సూచించారు.



డైరెక్టర్లు: కె. శ్రీనివాస్ మూర్తి, కె. పద్మలత, ఎం. భాస్కర్, ఎస్. శ్రీనివాస్.

డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భీమ్ హౌస్ నిర్మాణానికి శంకుస్థాపన





చిలుకూరు నవంబర్ 06:(ప్రజా న్యూస్ నెట్ వర్క్ సూరిబాబు)

మండలం కేంద్రంలోని జగ్జీవన్ రామ్ నగర్ కాలనీలో స్వేరోస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో, కందుకూరి గురువయ్య కుటుంబానికి నిర్మించనున్న భీమ్ హౌస్ను స్వేరోస్ నెట్వర్క్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. పేద కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని వీరయ్య, జిల్లా అధ్యక్షుడు పిడమర్తి దశరథర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లపల్లి శివకృష్ణ, జిల్లా ఈసీ మెంబర్ కందుకూరి ఉపేందర్,జిల్లా అధికార ప్రతినిధి విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు...

అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపిన హాస్టల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మట్టా గోపీనాథ్ రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్‌లో హాస్టళ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

హైదరాబాద్ దిల్సుక్నగర్ ప్రతినిధి (ప్రజా న్యూస్ నెట్‌వర్క్):

దిల్సుక్నగర్, గడ్డిఅన్నారం, చైతన్యపురి ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ప్రైవేట్ హాస్టల్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మట్టా గోపీనాథ్ రెడ్డి దీపావళి సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు మధుసూదన్ కి అసోసియేషన్ సభ్యులందరికీ,హాస్టల్స్ ఓనర్స్ కి హాస్టల్స్ సిబ్బందికి,హాస్టల్స్ లలో ఉంటున్న ప్రతి ఒక్కరికి దీపావళి శుభాకాంక్షలు తెలుపారు.వారు మాట్లాడుతూ హాస్టల్స్ లలో ఉంటున్న వారికి మెరుగైన వసతులు కల్పించడంతో పాటు, వారి భద్రత,ఆరోగ్యం,నాణ్యమైన ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాము అని అన్నారు.హాస్టళ్లలో నివసిస్తున్న వారికి పరిశుభ్రమైన వాతావరణం,శుభ్రమైన తాగునీరు,నాణ్యమైన భోజనం, సరైన పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించడం ప్రతి హాస్టల్ నిర్వాహకుల బాధ్యతగా తీసుకుంటాము అని. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యాజమాన్యాలు తగిన చర్యలు.ముఖ్యంగా హాస్టళ్లలో ఫైర్ సేఫ్టీ, సీసీ కెమెరాలు, అత్యవసర సమయంలో స్పందించే ఏర్పాట్లు, విద్యుత్ భద్రత వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.హాస్టల్ నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని.సూచించారు. మెరుగైన వసతులు కల్పిస్తూ, హాస్టళ్ల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలు



పాటించేలా అందరూ సహకరించాలని మట్టా గోపీనాథ్ రెడ్డి కోరారు.

జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా రామచంద్రాపురం జడ్పీహెచ్ఎస్‌లో న్యాయ అవగాహన కార్యక్రమం



సంగారెడ్డి మండలం నవంబర్ 6: ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

నవంబర్ 9వ తేదీన నిర్వహించనున్న జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకొని, సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు ఈరోజు రామచంద్రాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రూపు)లో న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా శ్రీమతి బి. సౌజన్య గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ న్యాయం అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) దేశవ్యాప్తంగా ఉచిత న్యాయ సేవలను అందిస్తోందని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడినవారు, మహిళలు, పిల్లలు, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారు, దివ్యాంగులు మరియు చట్టప్రకారం అర్హులైన ఇతర వర్గాల ప్రజలు ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని వివరించారు.జాతీయ న్యాయ సేవా దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, న్యాయ సేవాధికార సంస్థల ద్వారా ప్రజలకు ఉచిత న్యాయ సలహాలు, న్యాయవాదుల సేవలు, న్యాయ అవగాహన కార్యక్రమాలు మరియు లోక్ అదాలత్‌ల ద్వారా వివాదాల పరిష్కారం వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.విద్యార్థులకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, సమానత్వ హక్కు, విద్యా హక్కు, బాలల హక్కులు మరియు బాలల రక్షణకు సంబంధించిన చట్టాల గురించి వివరించారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు సామాజిక బాధ్యత, క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు.బాలలపై జరిగే లైంగిక వేధింపులు, బాల కార్మికత్వం, బాల్యవివాహాలు, అక్రమ రవాణా, బాలలపై శారీరక మరియు మానసిక వేధింపుల వంటి సమస్యల గురించి వివరించి, ఇలాంటి సంఘటనలు ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. ముఖ్యంగా బాలల రక్షణ కోసం అమలులో ఉన్న పోక్సో (పోక్సో) చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు, ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, వ్యక్తిగత వివరాలు, ఫోటోలు, పాస్‌వర్డ్‌లు మరియు ఓటీపీ వంటి సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని వివరించారు. హైకోర్టు న్యాయవాది శ్రీ మాణిక్ యాదవ్ గారు విద్యార్థులకు భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత, చట్టాల పట్ల అవగాహన, ప్రాథమిక హక్కులు, బాలల హక్కులు మరియు చట్టాన్ని గౌరవించాల్సిన అవసరం గురించి వివరించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా అన్యాయాలను అరికట్టవచ్చని తెలిపారు.రామచంద్రాపురం ఎస్ఐ శ్రీ ప్రియదర్శి గారు విద్యార్థుల భద్రత, పోలీసుల విధులు, సైబర్ నేరాల నివారణ, రోడ్డు భద్రత మరియు బాలల రక్షణకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని, అత్యవసర పరిస్థితుల్లో 112 హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవచ్చని వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమకు ఎదురయ్యే సందేహాలను అడిగి తెలుసుకోగా, అధికారులు మరియు న్యాయవాది వాటికి తగిన వివరణలు అందించారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకొని, తమ హక్కులను కాపాడుకుంటూ సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి.పి. రాథోడ్ గారు, రామచంద్రాపురం ఎస్ఐ శ్రీ ప్రియదర్శి గారు, హైకోర్టు న్యాయవాది శ్రీ మాణిక్ యాదవ్ గారు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థుల్లో చిన్న వయస్సు నుంచే చట్టాల పట్ల అవగాహన పెంపొందించడం, బాలల హక్కులను పరిరక్షించడం, ఉచిత న్యాయ సేవల గురించి తెలియజేయడం మరియు న్యాయం అందరికీ అందుబాటులో ఉండేలా చూడటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు మహాత్మా జ్యోతిబా ఫూలే పేరు పెట్టడం అభినందనీయం





మిర్యాలగూడ నవంబర్ 6 (ప్రజా న్యూస్ నెట్వర్క్ పి వెంకటయ్య)

మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ జనరల్ మహిళా స్థానంలో ఒక బీసీ మహిళకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు . భవిష్యత్తులో కూడా బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బీసీలకు అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి బీసీ సమాజం పక్షాన విజ్ఞప్తి బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్. మిర్యాలగూడ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సామాజిక సంఘ సంస్కర్త,బహుజనుల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతి బాఫూలే పేరు పెట్టడం పట్ల బీసీ సమాజం తరఫున మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా ఫూలే పేరు పెట్టడం ద్వారా ఆయన ఆశయాలకు,సమాజ సంస్కరణల కోసం చేసిన పోరాటానికి తగిన గౌరవం కల్పించారని అన్నారు.సామాజిక సమానత్వం,విద్య,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడి పేరును డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు పెట్టడం అభినందనీయమని పేర్కొన్నారు.గతంలో కూడా మిర్యాలగూడ మున్సిపాలిటీలో జనరల్ మహిళా స్థానంలో ఒక బీసీ మహిళకు అవకాశం కల్పించడం ద్వారా బీసీలకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు.అదేవిధంగా భవిష్యత్తులో కూడా మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీ సామాజిక వర్గానికి కేటాయించి,బీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి విజ్ఞప్తి చేస్తున్నామని జాజుల లింగంగౌడ్ తెలిపారు.బీసీలకు రాజకీయంగా,సామాజికంగా సముచిత స్థానం కల్పించేందుకు ఎమ్మెల్యే భవిష్యత్తులో కూడా ఇదే సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని కోరారు.

జర్నలిస్టుల హక్కుల సాధనే టిడబ్ల్యూజేఎఫ్ లక్ష్యం

– సంఘం బలోపేతం, జర్నలిస్టుల సంక్షేమం కోసం సమిష్టిగా పని చేయాలి

– సర్కారు వివక్ష పై సమరానికి సిద్ధం కావాలి – రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య





కుత్బుల్లాపూర్,నవంబర్ 6: ప్రజా న్యూస్ నెట్వర్క్ ..

రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కుల సాధనే లక్ష్యంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ పని చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. అన్ని జిల్లాల్లో టిడబ్ల్యూజేఎఫ్ సంఘాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ లోని సూరారంలో గల బాబు జగ్జీవన్ రామ్-అంబేద్కర్ భవన్ లో టీడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నాల్గవ మహాసభ విజయవంతంగా జరిగింది. ఈ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మామిడి సోమయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం సంఘం నిరంతరం ఉద్యమిస్తుందని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాదని, ఏ ఒక్క పత్రికకు అనుకూలం కాదని ఆయన స్పష్టం చేశారు. జర్నలిస్టుల కోసమే పుట్టిన టీడబ్ల్యూజేఎఫ్ సంఘం పాలకుల పక్షం ఉండదని జర్నలిస్టుల పక్షాన సమస్యలపై పోరాడుతుందని అన్నారు. జర్నలిస్టుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, జర్నలిస్టుల ఇళ్ళస్థలాలు, అక్రెడిటేషన్, హెల్త్ కార్డులు తదితర సంక్షేమ పథకాల సాధనకు పోరాటం చేస్తామని, ఈ పోరాటాలకు జర్నలిస్టులు ఐక్యంగా సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ,రాష్ట్రంలోని
సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. గతంలో సంఘంలో కీలక పదవులు చేపట్టిన కొందరు వ్యక్తులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం సంఘ ప్రతిష్ఠను దెబ్బతీశారని, ప్రస్తుతం టిడబ్ల్యూజేఎఫ్ ను మళ్లీ బలోపేతం చేసి జర్నలిస్టుల విశ్వాసాన్ని నిలబెట్టే దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీద అశోక్ అధ్యక్షతన ప్రముఖుల సమక్షంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యింది. అధ్యక్షులుగా అంగూరు గోవిందరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా శివ, ఉపాధ్యక్షులుగా దప్పు రామస్వామి, మంజుల రెడ్డి, వెంకట్ జోగు దివాకర్ ప్రధాన కార్యదర్శిగా బ్రహ్మచారి, కోశాధికారిగా సంజీవ్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా శ్రీశైలం, ప్రచార కార్యదర్శిగా మధు, కార్యవర్గ సభ్యులు లక్ష్మి, సుస్మిత, సాయిరాజ్, ఆనంద్, కుమార్ గౌడ్, శ్యాం ముదిరాజ్, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రవీణ్ రాజ్ నియమితులయ్యారు. సందర్భంగా టి డబ్ల్యూ జె ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ కమిటీని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు చిర్ర శ్రీనివాస్, జగదీష్ గుప్తా, మేడ్చల్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు కావాలి మోహన్, కూకట్పల్లి నియోజకవర్గ అధ్యక్షులు యాకయ్య, సీనియర్ జర్నలిస్టు శివ పార్వతి,స్వప్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దామోదర రాజనర్సింహా పీఏ, యువ అడ్వకేట్ తాటికొండ శ్రీధర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నేత ఎండి అభేద్.





((((ప్రజా న్యూస్ నవంబర్ 06 లిఅందోల్ ప్రతినిధి మహమ్మద్ ఆబేద్)))

రాష్ట్ర వైద్య, ఆరోగ్య, సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పీఏ, ఆయన ప్రియ శిష్యుడు, యువ అడ్వకేట్ తాటికొండ శ్రీధర్ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేత ఎండి అభేద్ ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

శ్రీధర్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, మంత్రి దామోదర రాజనర్సింహ నాయకత్వంలో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు

హుజూర్‌నగర్‌లో చోరీ కేసును ఛేదించిన పోలీసులు.. యువకుడి అరెస్ట్!

- అమ్మమ్మ మేనత్త బంగారు ఆభరణాలు దొంగిలించినట్లు ఆరోపణలు

- రూ.1.80 లక్షల విలువైన బంగారం స్వాధీనం.. పెట్రోలింగ్‌లో పట్టుబడిన నిందితుడు



హుజూర్‌నగర్ పట్టణం, నవంబర్ 6, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్ :

హుజూర్‌నగర్ పట్టణంలో నమోదైన బంగారు ఆభరణాల చోరీ కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో పట్టణానికి చెందిన మల్లెబోయిన నిఖిల్ (19)ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. కోదాడలోని ఎన్ఆర్ఎస్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న నిఖిల్ గత కొంతకాలంగా చెడు వ్యసనాలకు, కోడి పందాల బెట్టింగ్‌లకు అలవాటుపడి ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్నట్లు విచారణలో వెల్లడైంది. అప్పులు తీర్చేందుకు దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. సుమారు ఆరు నెలల క్రితం తన అమ్మమ్మకు చెందిన తులంన్నర బంగారు గొలుసును దొంగిలించి స్నేహితుడికి ఇచ్చినట్లు, అందులోని బంగారాన్ని కరిగించి విక్రయించి వచ్చిన డబ్బును వ్యక్తిగత అవసరాలకు వినియోగించినట్లు విచారణలో వెల్లడైనట్లు పేర్కొన్నారు. అదేవిధంగా నవంబర్ 3వ తేదీ రాత్రి తన మేనత్తకు చెందిన బంగారు పుస్తెలతాడును దొంగిలించిన ఘటనపై హుజూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో క్రైం నంబర్ 260/2026, బీఎన్ఎస్ 305, 317(2) సెక్షన్ల కింద కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో నవంబర్ 6వ తేదీ ఉదయం 10 గంటల సమయంలో హుజూర్‌నగర్ ఎస్ఐ తన సిబ్బందితో గోల్డ్ షాప్ బజార్ వైపు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన నిఖిల్‌ను పట్టుకుని విచారించారు. విచారణలో నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు వెల్లడించారు. అతడి నుంచి ఒక తులం కరిగించిన బంగారు ముద్దతో పాటు బంగారు పుస్తెలతాడును స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బంగారం విలువ సుమారు రూ.1.80 లక్షలుగా పోలీసులు అంచనా వేశారు. పెట్రోలింగ్ సమయంలో అప్రమత్తంగా వ్యవహరించి నిందితుడిని పట్టుకోవడంతో పాటు చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న హుజూర్‌నగర్ పోలీసుల చర్యలు స్థానికంగా చర్చనీయాంశమయ్యాయి.


రాష్ట్రంలో 1616 మంది స్పెషలిస్ట్ డాక్టర్ నియామకం

పల్లె పల్లెకూ ఉచిత వైద్యం: మంత్రి దామోదర రాజనర్సింహ.

ప్రజా న్యూస్ నవంబర్ 06 అందోల్ ప్రతినిధి (మహమ్మద్ అభేద్)

రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలను మరింత బలోపేతం చేసేందుకు 1616 మంది స్పెషలిస్ట్ డాక్టర్లను నియమిస్తున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. పల్లె పల్లెకూ ఉచిత వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు.

వచ్చే ఏడాది నాటికి ఆసుపత్రుల భవన నిర్మాణాలు పూర్తవుతాయని, జిల్లాల్లోనే 90 శాతం మంది పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని మంత్రి వివరించారు. ఆరోగ్య శాఖలో మూడేళ్లలో 15 వేల ఉద్యోగాలను భర్తీ చేయనున్నామని, నూతన ఆసుపత్రి భవనాల్లో తక్షణమే వైద్య పరికరాలను అమర్చుతామని తెలిపారు. ఈ నిర్ణయం పట్ల ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. అందోల్‌జోగిపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఎ. సత్యనారాయణ (చిట్టి బాబు) కూడా ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించారు.



చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలో వి-గార్డ్ ఇండస్ట్రీస్ సంస్థ తన సిఎస్ఆర్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) కార్యక్రమంలో భాగంగా నిర్మించిన ఈఎస్ఐ డిస్పెన్సరీ ప్రారంభోత్సవ కార్యక్రమం

వి-గార్డ్ హెల్త్ కేర్ ప్రోగ్రామ్ ద్వారా నిర్మించిన ఈ డిస్పెన్సరీ నిర్మాణ పనులు మార్చి 2026లో పూర్తి

హైదరాబాద్ ఉప్పల్ ప్రతినిధి కె శివ కుమార్ నవంబర్ 06 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్):

ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్,కమ్యూనికేషన్స్, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక అతిథులుగా టిఐఎఫ్ అధ్యక్షుడు కె. సుధీర్ రెడ్డి,సిఎన్ఏంఐఏఎస్ఎస్ చైర్మన్ డాక్టర్ కె. గోవింద రెడ్డి, టిజిఐఐసి జోనల్ మేనేజర్ మరియు కమిషనర్ బి. మధు డీఎస్ రెడ్డి సిఎన్ఏంఐఏఎస్ఎస్ వైస్ చైర్మన్ తాటి శ్రీనివాస్, కార్యదర్శి జి. రాఘవయ్య, జాయింట్ సెక్రటరీ పి. సురేష్, కోశాధికారి ఈ. మల్లికార్జున రెడ్డి మరియు మేనేజింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు ఈఎస్ఐ డిస్పెన్సరీ అందుబాటులోకి రావడంతో చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలోని కార్మికులకు, ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. కార్మికుల ఆరోగ్య సంరక్షణకు ఈ కేంద్రం ఎంతగానో ఉపయోగపడనుంది.



కోదాడ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమీక్ష!

- యూజీడీ, నూతన మున్సిపల్ భవన నిర్మాణంపై అధికారులతో చర్చ

- నాణ్యతతో పనులు పూర్తి చేయాలి.. అభివృద్ధిలో జాప్యం వద్దు : ఎమ్మెల్యే

కోదాడ పట్టణం, నవంబర్ 6, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్ :

కోదాడ పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంపై ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. శుక్రవారం కోదాడ క్యాంపు కార్యాలయంలో మున్సిపల్, పబ్లిక్ హెల్త్, రెవెన్యూ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పట్టణంలో చేపడుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనులు, మున్సిపల్ కార్యాలయ నూతన భవన నిర్మాణం, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధిపై సమగ్రంగా చర్చించారు. ఆయా పనుల ప్రస్తుత పురోగతి, నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలు, పనుల జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోదాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే లక్ష్యమని తెలిపారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని, నిర్మాణ సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పనిలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మున్సిపల్ కార్యాలయ నూతన భవన నిర్మాణ పనులను కూడా వేగవంతం చేయాలని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులకు ఎదురవుతున్న అడ్డంకులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో కోదాడ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు. సమావేశంలో మున్సిపల్, పబ్లిక్ హెల్త్, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.



వార్డు సభ్యుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

త్రిపురారం ఎంపీడీవో గారికి వినతిపత్రం

త్రిపురారం మండలం నవంబర్ 6 ప్రజా న్యూస్ నెట్వర్క్ రిపోర్టర్ గాసిరాం

వార్డు సభ్యుల హక్కులు, గౌరవం, సంక్షేమం మరియు గ్రామాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని వార్డు ఫోరం సభ్యుల తరఫున ఈరోజు త్రిపురారం ఎంపీడీవో గారికి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వార్డు సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ ప్రభుత్వం తమ డిమాండ్లను పరిశీలించి న్యాయం చేయాలని కోరారు.

వార్డు సభ్యుల ప్రధాన డిమాండ్లు:

1. ప్రతి వార్డు సభ్యునికి నెలకు రూ. 3,000 గౌరవ వేతనం చెల్లించాలి.
2. ప్రతి వార్డు అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలి.
3. ప్రతి వార్డు సభ్యునికి ప్రత్యేక హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలి.
4. విధుల్లో ఉన్న వార్డు సభ్యుడు మరణించిన సందర్భంలో వారి కుటుంబానికి రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియన్ అందించాలి.
5. గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శిలాఫలకాలపై సంబంధిత వార్డు సభ్యుల పేర్లను తప్పనిసరిగా నమోదు చేయాలి.

వార్డు సభ్యులు గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారికి తగిన గౌరవం, గుర్తింపు, ఆర్థిక భరోసా కల్పించాలని ఈ సందర్భంగా కోరారు.

ఈ కార్యక్రమంలో మండల వార్డు ఫోరం త్రిపురారం మండల అధ్యక్షులు గోపు శ్యామ్ సుందర్ రెడ్డి, , మండల మహిళా అధ్యక్షురాలు, బొడ్డు నర్సమ్మ ప్రధాన కార్యదర్శులు, సింగం అంజయ్య, మేగవత్ బాలనాయక్, మహిళా ప్రధాన కార్యదర్శి పదిశల చంద్రకళ , ఉపాధ్యక్షులు, వాంకుడోతూ నాగు, అవిరెండ్ల రవి (జిల్లా సభ్యులు బొజ్జ అలివేలు) కమిటీ సభ్యులు షేక్ హుస్సేన్ వలసాని సైదమ్మ, మరియు మీసాల సైదులు, మైనం సైదులు, కలకొండ శ్రీను, ధనవత్ జాను, నల్లగంటి శివన్ పలువురు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.



రాజస్వ మండలాధికారికి కౌన్సిలర్ ఆడోత్ అశోక్ నాయక్ వినతి.





మిర్యాలగూడ నవంబర్ 6 (ప్రజా న్యూస్ నెట్వర్క్ పి వెంకటయ్య)

మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో ఆరో వార్డు ఇందిరమ్మ కాలనీ లో గత ప్రభుత్వం అర్హులులో డబల్ బెడ్ రూములు ఇవ్వటం జరిగింది. డబల్ బెడ్ రూంలో వచ్చిన వారిలో సరైన నిబంధన లేకుండా ఇష్టం వచ్చిన రీతిగా టిఆర్ఎస్ పార్టీకి నచ్చిన వారికి ఇవ్వడం జరిగింది. వచ్చిన వారిలో అర్హులు ఎవరు పరిశీలించి ఇవ్వగలరని శుక్రవారం ఆర్డీవో రమణారెడ్డి కి,తాసిల్దార్ కి వినతి పత్రం ఆరో వార్డు కౌన్సిలర్ఆడోత్ అశోక్ నాయక్, కాలనీవాసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి ధనావత్ నాగు నాయక్ ,ఆరో వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటకృష్ణ , కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ మహిళఅధ్యక్షురాలు ఆకారపు శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాతన బోయిన వెంకటయ్య, మోర ప్రభాకర్ ముత్యాలమ్మ తల్లి దేవాలయ కమిటీ అధ్యక్షులు, పల్లె భాస్కర్, ఒంటెద్దు లక్ష్మారెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌లో పేదల సొంతింటి కల సాకారం దిశగా అడుగులు!

- 110 ఎకరాల్లో రూ.120 కోట్లతో 2,160 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

- 1,434 ఇళ్లు పూర్తి.. లబ్ధిదారుల జాబితా విడుదల



హుజూర్‌నగర్ పట్టణం, నవంబర్ 6, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్ : పేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో హుజూర్‌నగర్ పట్టణంలోని ఫణిగిరి గుట్ట వద్ద ఇందిరమ్మ ఇళ్ల కాలనీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. సుమారు 110 ఎకరాల విస్తీర్ణంలో రూ.120 కోట్ల వ్యయంతో 2,160 సింగిల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టారు. వీటిలో ఇప్పటివరకు 1,434 ఇళ్ల నిర్మాణం పూర్తయినట్లు సమాచారం. ఇళ్ల కేటాయింపునకు సంబంధించి అధికారులు అర్హులైన లబ్ధిదారుల జాబితాను విడుదల చేశారు. అర్హత ఆధారంగా పారదర్శకంగా ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. నవంబర్ 12 లేదా 14వ తేదీన రాహుల్ గాంధీ చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే కార్యక్రమానికి సంబంధించిన అధికారిక తేదీ ఇంకా ఖరారు కావాల్సి ఉంది. ఇళ్ల నిర్మాణం పూర్తయి, పట్టాల పంపిణీ ప్రక్రియ ముగిస్తే ఎంతోకాలంగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ఊరట లభించనుంది.

ఓటు ప్రాముఖ్యతపై విద్యార్థులకు వ్యాసరచన పోటీ!

- ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ ఆధ్వర్యంలో కార్యక్రమం

- 9, 10వ తరగతి విద్యార్థులకు పోటీలు.. ప్రజాస్వామ్యంపై అవగాహన



హుజూర్‌నగర్ పట్టణం, నవంబర్ 6, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్ :హుజూర్‌నగర్ పట్టణంలోని ఎన్ఎన్పీ క్యాంప్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ ఆధ్వర్యంలో ఓటు ప్రాముఖ్యతపై ఈజీ రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. 9వ, 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఈ పోటీలో ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాధాన్యత, ప్రతి పౌరుడి బాధ్యత, ఎన్నికల్లో ఓటు వినియోగం వంటి అంశాలపై విద్యార్థులు తమ ఆలోచనలను వ్యాసరూపంలో వ్యక్తపరిచారు. విద్యార్థుల్లో ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంపొందించడంతో పాటు బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహమ్మద్ జానీ, ఉపాధ్యాయులు, నిర్వాహకులు, 9వ మరియు 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

విక్రమ్ రెడ్డి వంద మందితో వచ్చి బూత్ క్యాప్చరింగ్‌కు యత్నించారు: మంత్రి ఆనం

- స్థానిక ఎన్నికల తీరుపై వైసీపీకి మంత్రి ఆనం చురకలు

- బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు నిర్వహిస్తున్నామన్న ఆనం

- తన సహనాన్ని చేతకానితనంగా చూడొద్దని విక్రమ్ రెడ్డికి హెచ్చరిక



స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, వైసీపీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కూటమి ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తుంటే, వైసీపీ అడ్డంకులు సృష్టిస్తోందని ఆయన ఆరోపించారు.నెల్లూరులో ఆయన మాట్లాడుతూ... ఓసీకి కేటాయించిన మేయర్ స్థానాన్ని బీసీలకు కేటాయించడమే టీడీపీ నిబద్ధతకు నిదర్శనమని స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో నామినేషన్ల సమయంలోనే అభ్యర్థులను బెదిరింపులకు గురి చేశారని... ఇప్పుడు సక్రమంగా ఎన్నికలు జరుగుతుంటే ఆటంకాలు కలిగిస్తున్నారని విమర్శించారు. ఆత్మకూరులో 10 వార్డులు వైసీపీ గెలుచుకున్నా తాము అభ్యంతరం చెప్పలేదని గుర్తుచేశారు. అనంతసాగరం పోలింగ్ కేంద్రంలో జరిగిన ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. మాజీ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి వందమంది అనుచరులతో వచ్చి బూత్ క్యాప్చరింగ్‌కు ప్రయత్నించారని, దొంగ ఓట్లు వేయించారని సంచలన ఆరోపణలు చేశారు. దొంగ ఓట్లు వేస్తుంటే చూస్తూ ఊరుకోవాలా? అని ప్రశ్నించారు.ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డిని ఉద్దేశించి ఆనం ఘాటు వ్యాఖ్యలు చేశారు. తన రాజకీయ అనుభవాన్ని తక్కువ అంచనా వేయొద్దని, సుప్రీంకోర్టుకు లాగుతాననే బెదిరింపులకు తాను భయపడనని స్పష్టం చేశారు. ప్రస్తుతం సంయమనంతో వ్యవహరిస్తున్నానని, తన సహనాన్ని చేతకానితనంగా భావించవద్దని ఆయన గట్టిగా హెచ్చరించారు.

శాంతిపురం కేసులో టీడీపీ ఎమ్మెల్యే అమరనాథ రెడ్డికి భారీ ఊరట.. కేసు కొట్టివేసిన కుప్పం కోర్టు



పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డితో పాటు పలువురు టీడీపీ నేతలకు భారీ ఊరట లభించింది. 2021లో శాంతిపురంలో రైతుల సమస్యలపై నిర్వహించిన ధర్నాకు సంబంధించి నమోదైన కేసును కుప్పం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కొట్టివేసింది. ఈ తీర్పుతో ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి సహా మొత్తం 29 మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు నిర్దోషులుగా బయటపడ్డారు. 2021లో రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ టీడీపీ నేతలు చేసిన ఆందోళనపై రాళ్లబుదుగూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి కోర్టులో విచారణ జరిగింది. ఇందులో ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డిని ఏ-1 నిందితుడిగా చేర్చగా, పి. మనోహర్, పి.ఎస్. మునిరత్నం, గౌనివారి శ్రీనివాసులు వంటి మరికొందరు నేతలు కూడా నిందితులుగా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి ఈరోజు తుది విచారణ జరగగా, ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి సహా ఇతర నేతలు కోర్టుకు హాజరయ్యారు. వాదనలు విన్న న్యాయస్థానం, కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. కోర్టు తీర్పుపై టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజకీయ కక్ష సాధింపుతోనే తమపై తప్పుడు కేసులు బనాయించారని, చివరకు న్యాయమే గెలిచిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి వ్యాఖ్యానించారు.

పంచాయతీ నిధులను పప్పుబెల్లాల్లా వాడేశారు : వైసీపీపై అశోక్ బాబు ఫైర్



గత వైసీపీ ప్రభుత్వం గ్రామీణ వ్యవస్థను సర్వనాశనం చేసిందని మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పంచాయతీల కోసం ఇచ్చిన కోట్ల రూపాయల నిధులను జగన్ దారి మళ్లించి పప్పుబెల్లాల్లా పంచిపెట్టారని ఆరోపించారు. కరోనా కష్టకాలంలో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లేందుకు కూడా గ్రామాల్లో నిధులు లేకుండా చేసిన పాపం జగన్‌దేనని మండిపడ్డారు. ఇంటింటికీ చెత్త పన్ను వేసి ప్రజలను పీడించారని, పన్ను కట్టనివారికి పింఛన్లు ఆపేస్తామని బెదిరించారని అశోక్ బాబు గుర్తుచేశారు. రూ. 3,000 కోట్ల ఉపాధి హామీ నిధులను వైసీపీ కార్యకర్తలు దోచుకున్నారని ఆరోపించారు. నాసిరకం మద్యం బ్రాండ్లతో గ్రామీణ ప్రజల జేబులు గుల్ల చేసి వారి ప్రాణాలతో చెలగాటమాడారని అన్నారు.

అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, గత ప్రభుత్వం రైతులకు ఎగ్గొట్టిన రూ. 1,600 కోట్ల ధాన్యం బకాయిలను వారి ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ఇప్పుడు ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే డబ్బులు చెల్లిస్తున్నామన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవతో అటవీ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టామని, మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోందని... రేపటి జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్‌లో కూడా కూటమి అభ్యర్థుల గెలుపు ఖాయమని అశోక్ బాబు ధీమా వ్యక్తం చేశారు.

రాహుల్ గాంధీ టీ మీటింగ్‌కు సిద్ధరామయ్య గైర్హాజరు!



కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత సిద్ధరామయ్య పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఏర్పాటు చేసిన కీలక సమావేశానికి దూరంగా ఉన్నారు. ఈరోజు రాహుల్ గాంధీ టీ మీటింగ్‌కు తాను హాజరుకాలేనని, ముందుగా నిర్ణయించుకున్న పర్యటన ఉందని ఆయన పార్టీకి తెలియజేశారు. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, కర్ణాటక పీసీసీ అధ్యక్షుడు బీకే హరిప్రసాద్ ఈ సమావేశానికి హాజరవుతారని తెలుస్తోంది. షెడ్యూల్ ప్రకారం సిద్ధరామయ్య ఈరోజు హాసన్ జిల్లా పర్యటనకు వెళ్లారు. అక్కడ చారిత్రక హసనాంబ ఆలయంలో జరుగుతున్న వార్షిక జాతర మహోత్సవంలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకోనున్నారు. హొయసల కాలం నాటి ఈ ఆలయం అక్టోబర్ 29న భక్తుల కోసం తెరుచుకోగా, నవంబర్ 11న ఉత్సవాలు ముగియనున్నాయి.

ఇదిలా ఉండగా, ఇటీవల తనపై వచ్చిన నకిలీ స్టింగ్ ఆపరేషన్ వీడియో వ్యవహారంపై చర్చించేందుకు సిద్ధరామయ్య ఈనెల 3న ఢిల్లీలో రాహుల్ గాంధీతో సమావేశమయ్యారు. ఈ భేటీ తర్వాతే ఆయన రాహుల్ సమావేశానికి గైర్హాజరు కావడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. మరోవైపు, సిద్ధరామయ్యను లక్ష్యంగా చేసుకుని రూపొందించిన స్టింగ్ వీడియోపై బెంగళూరు పోలీసులు కీలక ప్రకటన చేశారు. ఈ వీడియోలో ఉన్న లైంగిక వేధింపుల ఆరోపణలు 'కల్పితం, ఉద్దేశపూర్వకంగా సృష్టించిన కథనం' అని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని తెలిపారు. వీడియోలో కనిపించిన వ్యక్తులందరినీ విచారించామని, వారి వాంగ్మూలాలు, సేకరించిన ఆధారాల ప్రకారం ఆ ఆరోపణలు కట్టుకథ అని తేలినట్లు పోలీసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వీడియో సృష్టి, రికార్డింగ్, సర్క్యులేషన్‌పై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని వారు స్పష్టం చేశారు.

బాపట్ల జిల్లాలో సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే.. రైతులతో ముఖాముఖి



ముఖ్యమంత్రి చంద్రబాబు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన చేపట్టారు. ఇందులో భాగంగా ఆయన శుక్రవారం బాపట్ల జిల్లాకు చేరుకున్నారు. అమరావతి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరిన ఆయన, మార్గమధ్యంలో ఏరియల్ సర్వే ద్వారా తుపాను కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలను మరోసారి పరిశీలించారు. అనంతరం సూర్యలంక ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో ల్యాండ్ అయ్యారు. ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి ముఖ్యమంత్రి రోడ్డు మార్గంలో బాపట్ల మండలం జిల్లెలమూడి వంతెన వద్దకు బయలుదేరారు. అక్కడ తుపాను ధాటికి తీవ్రంగా దెబ్బతిన్న డ్రెయిన్లను పరిశీలించి, వాటి పునరుద్ధరణ పనులపై నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం ముఖ్యమంత్రి పత్తిపాడు నియోజకవర్గంలోని రేటూరు గ్రామానికి వెళతారు. ఆ గ్రామంలో తుపాను కారణంగా నీట మునిగిన వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. పంట నష్టపోయిన రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వారికి భరోసా ఇవ్వనున్నారు. క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచనా వేసి, సహాయక చర్యలను వేగవంతం చేయడంపై ఈ పర్యటనలో సీఎం దృష్టి సారించారు.

బిజెపిలో చేరిన జవహర్ నగర్ మూడవ డివిజన్,అంబేద్కర్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్





హైదరాబాద్ మల్కాజిగిరి ప్రతినిధి నవంబర్ 06 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్):

జవహర్ నగర్ 3వ డివిజన్‌కు చెందిన అంబేద్కర్ నగర్‌లో జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కప్పల శ్రావణ్ కుమార్ పెద్ద ఎత్తున తమ అనుచరులతో కలిసి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ గారు మాట్లాడుతూ కప్పల శ్రావణ్ కుమార్ వంటి క్రియాశీలక నాయకులు తమ అనుచరులతో బీజేపీలో చేరడం వల్ల జవహర్ నగర్ ప్రాంతంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మాత్రమేనని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలిచేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని భరోసా ఇచ్చారు. జవహర్ నగర్ చెత్త డంపింగ్ యార్డ్ వల్ల స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన ఆరోగ్య, పర్యావరణ సమస్యలపై తాము చేస్తున్న పోరాటంలో ప్రజలందరూ పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్థానిక సమస్యల పరిష్కారంలోను, ప్రజా వ్యతిరేక విధానాలపైనా రాజీలేని పోరాటాలు చేస్తామని, కొత్తగా పార్టీలో చేరిన వారికి సరైన గుర్తింపు, గౌరవం ఉంటాయని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. స్థానిక జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షుడు కలికోట కమలాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు ఏనుగు సుదర్శన్ రెడ్డి, నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, జిల్లా బిజెపి కార్యదర్శి గాలి సంపత్ యాదవ్, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి ముత్యం సుజాత, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మహేందర్ యాదవ్, జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడు రామ్ నాయక్, జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షురాలు రషీదా బేగం, మాజీ కార్పొరేటర్ పానుగంటి బాబు, సీనియర్ నాయకులు అశోక్ గౌడ్, సంతోష్ గుప్తా, నరేష్ యాదవ్, చంద్రపురి డివిజన్ బిజెపి అధ్యక్షుడు జోగారావు, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు మహేశ్వరి గౌడ్, గిరికత్తుల వెంకన్న, కీసర డివిజన్ బిజెపి అధ్యక్షుడు బాలరాజ్ యాదవ్, స్థానిక డివిజన్ ప్రధాన కార్యదర్శులు పుల్లూరి అనిల్, బొమ్మ యాదగిరి, వేపుల సన్నీ, నాయకులు కొరిపెల్లి దయాకర్, శాగ అనిల్, రాకేష్, సాయి కుమార్, శ్రీను ముదిరాజ్, మహిళా నాయకులు కూరగాయల స్వర్ణ, శ్యామల, భవాని తదితర పెద్ద సంఖ్యలో బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌లో 2,160 ఇందిరమ్మ ఇళ్ల కాలనీని పరిశీలించిన మంత్రి ఉత్తమ్!

- అర్హులకే పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు.. మౌలిక వసతుల పనులు వేగవంతం చేయాలి

- 110 ఎకరాల్లో నిర్మాణం.. గ్రీనరీ, ఇతర సదుపాయాలపై ప్రత్యేక దృష్టి





హుజూర్‌నగర్ పట్టణం, నవంబర్ 6, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్ :

సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలోని రామస్వామి గుట్ట వద్ద 110 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇళ్ల కాలనీని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. కాలనీలో కొనసాగుతున్న నిర్మాణ పనులు, మౌలిక వసతుల కల్పన, గ్రీనరీ అభివృద్ధి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో అవసరమైన అన్ని సదుపాయాలను ప్రణాళికాబద్ధంగా కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

ఇళ్ల నిర్మాణంతో పాటు రహదారులు, తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులకే పారదర్శకంగా ఇళ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. అర్హతే ప్రామాణికంగా కేటాయింపులు చేపడతామని, ఎలాంటి అన్యాయానికి తావులేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పేదలకు సొంతింటి కలను సాకారం చేయడంతో పాటు కాలనీని అన్ని సదుపాయాలతో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో ఎంపీ రఘువీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నండ్‌లాల్ పవార్, ఎస్పీ కె. నరసింహ తదితర అధికారులు పాల్గొన్నారు.

ఒకటి కాదు రెండు కాదు..

70కి పైగా అవమానాలు భరించా!: విజయసాయిరెడ్డి



రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి వైసీపీ అధినేత జగన్ పై మరోసారి తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. తాను స్థాపిస్తున్న కొత్త పార్టీలో పలువురు నాయకులు చేరుతున్న సందర్భంగా విజయసాయిరెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసీపీ నుంచి తనను జగన్ అవమానించి బయటకు పంపించారని, పొమ్మనకుండా పొగబెట్టారని సంచలన ఆరోపణలు చేశారు.

ఈ నెల 11వ తేదీన తన కొత్త పార్టీ ఆవిర్భావం ఉంటుందని స్పష్టం చేశారు. కొత్త పార్టీలో చేరికలను స్వాగతించారు. విశ్వ హిందూ పరిషత్‌లో దశాబ్దాలుగా పనిచేసిన సుమతి రెడ్డి, అనకాపల్లికి చెందిన హిందూ ఎస్సీ, ఎస్టీ కులాల పరిరక్షణ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బోని గణేశ్ తమ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. సుమతి రెడ్డి రాబోయే ఎన్నికల్లో తిరుపతి జిల్లా నుంచి శాసనసభకు పోటీ చేస్తారని, నియోజకవర్గాన్ని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. ఈ చేరికలు తమ పార్టీ సిద్ధాంతానికి నిదర్శనమని, అన్ని కులాలు, మతాలు, వర్గాలకు సమన్యాయం చేయడమే తమ లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. "రాష్ట్రాన్ని రెండు కుటుంబాల చేతుల్లో పెట్టకూడదు. రాజ్యాంగబద్ధంగా ఎవరి హక్కులు వారికి దక్కాలి. యువతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, అంతర్గత ప్రజాస్వామ్యంతో మా పార్టీ నడుస్తుంది" అని ఆయన వివరించారు.

జగన్ నన్ను బయటకు గెంటేశారు

వైసీపీ నుంచి బయటకు రావడానికి గల కారణాలను వివరిస్తూ ఆయన తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. "నేను పార్టీని వదిలి వెళ్ళలేదు, నన్ను బయటకు తోసేశారు. పొమ్మనకుండా పొగబెట్టి, అప్పుడప్పుడు అవమానించి, ఒక మనిషిగా భరించలేనటువంటి పరిస్థితులు కల్పించారు. అందుకే ఆ పార్టీని వీడాల్సి వచ్చింది. స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారు ననెప్పుడూ అవమానించలేదు. కానీ జగన్ పాలనలోనే ఇది జరిగింది. చెప్పుడు మాటలు విని నన్ను దూరం పెట్టారు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

ఒకటి రెండు కాదు, 70కి పైగా అవమానాలను భరించానని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే పనులు చేస్తే ఎవరైనా ఎలా ఊరుకుంటారని ప్రశ్నించారు. "ప్రతి మనిషికీ ఆత్మగౌరవం ఉంటుంది. నా ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినప్పుడు ఇక అక్కడ ఉండలేకపోయాను. కూర్చున్న కొమ్మను నరికేసినప్పుడు ఇంకేం చేయగలం? అందుకే బయటకు వచ్చాను" అని అన్నారు.

హిందూత్వ ముద్రపై స్పందన

పార్టీలో కాషాయ రంగు ప్రభావం ఎక్కువ అంటున్నారనే విమర్శపై విజయసాయిరెడ్డి స్పందిస్తూ, "మనం భారతమాత బిడ్డలం. మన అమ్మ గురించి మనం గొప్పగా చెప్పుకుంటాం. అలాగని ఇతరులను ద్వేషించం. భారతదేశంలోని ప్రతి క్రిస్టియన్, ముస్లిం వెనుక భారతీయ డీఎన్ఏ ఉంది. ఇది నిరూపితమైన సత్యం. మేము హిందూ ధర్మం గురించి మాట్లాడితే ఇతరులకు వ్యతిరేకం కాదు. అందరికీ సమన్యాయం చేయడమే మా పార్టీ ఉద్దేశం," అని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నామని విర్రవీగితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ ఏకపక్ష వైఖరి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని ఆయన విమర్శించారు. తాము పెట్టబోయే పార్టీలో ప్రతి ఒక్కరినీ గౌరవంగా చూసుకుంటామని, ప్రజాస్వామ్యబద్ధంగా ముందుకు వెళ్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర భవిష్యత్తును మార్చే మూడో ప్రత్యామ్నాయంగా తమ పార్టీ నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

దీపావళి బాణసంచా దుకాణాల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలి!

- అధిక ధరల విక్రయాలు, నిబంధనల ఉల్లంఘనలకు అడ్డుకట్ట వేయాలి

- ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే లక్ష్యంగా అధికారులు చర్యలు తీసుకోవాలి: కొండ హరీష్ గౌడ్

హుజూర్‌నగర్ పట్టణం, నవంబర్ 6, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్ :
దీపావళి పండుగ సందర్భంగా హుజూర్‌నగర్ పట్టణంలో ఏర్పాటు చేసే శాశ్వత, తాత్కాలిక బాణసంచా దుకాణాల వద్ద ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ అధికారులను కోరారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ సతీష్, ఫైర్ ఆఫీసర్ సుబ్బరామిరెడ్డి, తహసీల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ యాదగిరికి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ గౌడ్ మాట్లాడుతూ బాణసంచా దుకాణాల నిర్వాహకులు సంబంధిత శాఖల నుంచి తప్పనిసరిగా అనుమతులు పొందాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జనావాసాలకు దూరంగా సురక్షితమైన బహిరంగ ప్రదేశాల్లోనే దుకాణాలు ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణంలోని జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాలు, నివాసాల మధ్య ఏర్పాటు చేసిన దుకాణాలను గుర్తించి ప్రజలకు ప్రమాదం కలగకుండా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని విజ్ఞప్తి చేశారు. నాణ్యతలేని, గడువు ముగిసిన బాణసంచా విక్రయాలను అరికట్టడంతో పాటు అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి దుకాణంలో అగ్నిమాపక పరికరాలు, ఇసుక, నీటి సదుపాయాలు తప్పనిసరిగా ఉండేలా అధికారులు తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పండుగ వేళ చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉన్నందున ముందస్తు భద్రతా చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడాలని సూచించారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, వెలుగులు నింపాలే తప్ప ప్రమాదాలకు కారణం



కాకూడదని హరీష్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు బెల్లంకొండ నరేష్ గౌడ్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి కంటు నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, పట్టణ ఉపాధ్యక్షుడు పైడిమర్రి విజయ్, కొప్పెర సాయిరాం, చిలక రాజు సైదులు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోస్టన్‌లో నల్గొండ యువతి అదృశ్యం... కొనసాగుతున్న గాలింపు

అమెరికాలోని బోస్టన్‌లో ఉన్నత చదువుల కోసం వెళ్లిన నల్గొండ జిల్లా యువతి శ్రీజ కోయ (23) అదృశ్యమైన ఘటన తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. నవంబర్ 2వ తేదీ రాత్రి నుంచి ఆమె కనిపించకుండా పోగా, నాలుగు రోజులు గడిచినా ఆచూకీ లభ్యం కాలేదు. శ్రీజ కోసం బోస్టన్ పోలీసులు గాలింపు చర్యలను ముమ్మరం చేసి, ప్రజల సహాయం కోరుతున్నారు.పోలీసుల కథనం ప్రకారం, శ్రీజ నవంబర్ 2వ తేదీ రాత్రి సుమారు 9:45 గంటలకు డార్చెస్టర్‌లోని తన నివాసం నుంచి బయటకు వెళ్లారు. అప్పటి నుంచి ఆమె తిరిగి రాలేదు. ఆమె నల్ల జాకెట్, బ్లూ జీన్స్ ధరించినట్లు గుర్తించారు. శ్రీజ కార్సన్ బీచ్ లేదా హార్బర్ పాయింట్ ప్రాంతాల్లో ఉండే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు.



ఆమె 5 అడుగుల 3 అంగుళాల నుంచి 5 అడుగుల 5 అంగుళాల ఎత్తు, సన్నని శరీరంతో, నల్లటి జుట్టుతో ఉంటారని పోలీసులు వివరించారు.నల్గొండ జిల్లా కనగల్ మండలం శబ్దులాపురం గ్రామానికి చెందిన కోయ యాదగిరిరెడ్డి, రూప దంపతుల ఏకైక కుమార్తె శ్రీజ. సుమారు ఏడాది క్రితం స్టూడెంట్ వీసాపై అమెరికాకు వచ్చిన ఆమె, యూనివర్సిటీ ఆఫ్ మసాచుసెట్స్ బోస్టన్‌లో చదువుకుంటూ పార్ట్ టైమ్ ఉద్యోగం చేస్తున్నారు. అయితే, శ్రీజ మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతుండవచ్చని యూనివర్సిటీ వర్గాలు పేర్కొన్నాయి.తమ కుమార్తె అదృశ్యం కావడంతో శ్రీజ తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆమెను కనుగొనడంలో సహాయం చేయాలని బోస్టన్‌లోని తెలుగువారికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కూడా స్పందించారు. అధికారులతో మాట్లాడి, భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేసుకుని శ్రీజను సురక్షితంగా వెతికి పట్టుకోవాలని సూచించారు.ప్రస్తుతం శ్రీజ ఆచూకీ కోసం గాలింపు కొనసాగుతోంది. ఆమెకు సంబంధించిన ఏ చిన్న సమాచారం తెలిసినా 911కు గానీ, డార్చెస్టర్ డిటెక్టివ్స్‌కు (617) 343-4335 నంబర్‌లో గానీ తెలియజేయాలని పోలీసులు ప్రజలను కోరుతున్నారు.



ఒక్క ఎకరం అమ్మినట్టు నిరూపించినా ఊడిగం చేస్తా

: ప్రభుత్వానికి మాధవరం కృష్ణారావు సవాల్



కూకట్‌పల్లి భూముల వ్యవహారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి బహిరంగ సవాల్ విసిరారు. కూకట్‌పల్లిలో తాము ఒక్క ఎకరం భూమి అమ్మినట్లు నిరూపిస్తే, వారి ఇంట్లో ఊడిగం చేయడానికి సిద్ధమని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము పోరాడి సాధించిన మియాపూర్ భూములపై కోర్టు ఆర్డర్ కాపీ రాకముందే ప్రభుత్వం వేలానికి సిద్ధమైందని మాధవరం ఆరోపించారు. హౌసింగ్ బోర్డుకు చెందిన భూములను కూడా ఇష్టానుసారంగా అమ్ముతున్నారని, ఇవన్నీ పేదలకు చెందినవని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌ను విమర్శిస్తూ, ఆయనకు హైదరాబాద్ నగరంపై కనీస అవగాహన లేదని ఎద్దేవా చేశారు.“చెరువుల అభివృద్ధికి రూ.50 కోట్లు ఖర్చు పెడుతూ, మరోవైపు వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను అమ్మడం ఎంతవరకు సమంజసం?“ అని మాధవరం ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పేదలకు చెందిన భూముల అమ్మకం విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ చూస్తూ ఊరుకోబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై తన పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

వన్ మినిట్ వీడియోలతో విష ప్రచారం చేస్తున్నారు :బీద రవిచంద్ర



వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ ఎమ్మెల్సీ, నెల్లూరు జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రతిపక్ష హోదా కూడా లేని జగన్, ఇటీవలి స్థానిక సంస్థల ఎన్నికల్లో తన ఓటు హక్కును కూడా వినియోగించుకోలేదని ఆయన ఎద్దేవా చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.వైసీపీ నేతలకు పోటీ చేసే సత్తా లేకనే, నామినేషన్లలో తప్పులు దొర్లేలా చేసి పోటీ నుంచి పారిపోయారని రవిచంద్ర ఆరోపించారు. కూటమి పార్టీలతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ప్రజలు విశ్వసించి స్థానిక ఎన్నికల్లో గెలిపిస్తున్నారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల కన్నా జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి మరింత మెరుగైన ఫలితాలు సాధించబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.సోషల్ మీడియాలో ‘వన్ మినిట్ వీడియో‘ల పేరుతో వైసీపీ విష ప్రచారం చేస్తోందని బీద రవిచంద్ర మండిపడ్డారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మంత్రి నారాయణపై ఆరోపణలు చేసినా ఆయా డివిజన్లలో గెలిచింది ఎవరని ప్రశ్నించారు. పెట్రోల్ బాంబులు వేసింది, కత్తులతో తరిమింది ఎవరు? అంటూ నిలదీశారు. వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి తన కారుతో టీడీపీ కార్యకర్తలను చంపేందుకు ప్రయత్నించారని తీవ్ర ఆరోపణలు చేశారు. వైసీపీ చెబుతున్న అబద్ధాలను ప్రజలు నమ్మడం లేదని, అందుకే కూటమి నాయకత్వంపై విశ్వాసం ఉంచారని బీద రవిచంద్ర పేర్కొన్నారు.

వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అరెస్ట్



గుంటూరులో రాజకీయ వాతావరణం వేడెక్కింది. వైసీపీకి చెందిన ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. గుంటూరు సమీపంలోని నల్లపాడు వద్ద రోడ్డుపై ధర్నా చేసి, ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించారన్న ఆరోపణలపై నిన్న అర్ధరాత్రి దాటిన తర్వాత ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు.స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ అనంతరం వెంగళాయపాలెం నుంచి బ్యాలెట్ బాక్సులను తరలిస్తుండగా ఈ వివాదం మొదలైంది. బ్యాలెట్ బాక్సులను మార్చేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ వైసీపీ శ్రేణులు నల్లపాడు పద్ద వాహనాన్ని అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే ఎమ్మెల్సీ అప్పిరెడ్డి నేతృత్వంలో పార్టీ కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగారు.ఈ ఆందోళన కారణంగా గుంటూరు-నల్లపాడు మార్గంలో భారీగా ట్రాఫిక్ స్తంభించిపోయింది. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, ఆందోళనకారులను చెదరగొట్టారు. అనంతరం, ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించడం, అనుమతి లేకుండా రహదారిపై ఆందోళన చేపట్టడం వంటి అభియోగాలపై పోలీసులు కేసు నమోదు చేశారు. అర్ధరాత్రి దాటిన తర్వాత అప్పిరెడ్డిని అరెస్ట్ చేసి, నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాత్రంతా ఆయనను స్టేషన్‌లోనే ఉంచిన పోలీసులు, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

కుర్చీలో ఆర్టీసీ డీఎం, నేలపై కార్మికులు.. మంత్రి పొన్నం సీరియస్!



సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ (డీఎం) వ్యవహారశైలిపై తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. కార్మికులతో సమావేశమైన సమయంలో డీఎం కుర్చీలో కూర్చోగా, కార్మికులు నేలపై కూర్చున్నట్లుగా ప్రచారంలోకి వచ్చిన ఘటనపై ఆయన పూర్తిస్థాయి విచారణకు ఆదేశించారు. ఈ మేరకు ఆర్టీసీ ఎండీతో మాట్లాడి, ఘటనకు బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ విషయంపై మంత్రి పొన్నం ప్రభాకర్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. “సిద్దిపేట డిపోలో జరిగిన ఘటన నా దృష్టికి వచ్చింది. ఈ అంశంపై తక్షణమే ఆర్టీసీ ఎండీతో మాట్లాడి, సమగ్ర విచారణ జరిపించాలని ఆదేశించాను. విచారణలో బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు ఉంటాయి“ అని తెలిపారు.ప్రజా పాలన ప్రభుత్వంలో కార్మికుల సంక్షేమానికి, వారి ఆత్మగౌరవానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు. “ఆర్టీసీ సంస్థ అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో కీలకం. సంస్థ కోసం నిరంతరం శ్రమిస్తున్న కార్మికులను గౌరవంగా చూడాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉంది. వారి ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా ఎవరు వ్యవహరించినా సహించే ప్రసక్తే లేదు“ అని మంత్రి స్పష్టం చేశారు.కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా, అగౌరవంగా ప్రవర్తించే అధికారులపై భవిష్యత్తులో కఠిన చర్యలు తప్పవని పొన్నం ప్రభాకర్ గట్టిగా హెచ్చరించారు. అధికారులు తమ పరిధిలో కార్మికులతో గౌరవప్రదంగా, బాధ్యతాయుతంగా మెలగాలని ఆయన హితవు పలికారు.

అంతర్జాతీయ ఎమ్మీ వేదికపై విజయ్ సేతుపతి..

తొలి భారతీయ నటుడిగా అరుదైన ఘనత

ప్రముఖ తమిళ నటుడు, 'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి తన కెరీర్‌లో మరో అరుదైన మైలురాయిని చేరుకున్నారు. న్యూయార్క్‌లో నవంబర్ 23న జరగనున్న 54వ అంతర్జాతీయ ఎమ్మీ అవార్డుల వేడుకలో ఆయన ప్రజెంటర్‌గా వ్యవహరించనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక వేదికపై అవార్డును ప్రదానం చేయనున్న తొలి భారతీయ నటుడిగా విజయ్ సేతుపతి చరిత్ర సృష్టించబోతున్నారు. భారతీయ నటులు అంతర్జాతీయ వేదికలపై సత్తా చాటుతున్న తరుణంలో ఈ గౌరవం దక్కడం గర్వకారణం.

గతంలో 2016లో నటి ప్రియాంక చోప్రా ప్రైమ్‌టైమ్ ఎమ్మీ అవార్డుల వేదికపై ప్రజెంటర్‌గా మెరిశారు. అయితే, ఇంటర్నేషనల్ ఎమ్మీ అవార్డుల వేదికపై ఈ గౌరవం దక్కించుకున్న తొలి భారతీయ నటుడు విజయ్ సేతుపతే. భారతీయ ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయడంలో ఇంటర్నేషనల్ అకాడమీ ఆఫ్ టెలివిజన్ ఆర్ట్స్ & సైన్సెస్ బోర్డు సభ్యురాలు, నిర్మాత కవితా గుప్తా కీలక పాత్ర పోషిస్తున్నారు. 2024లో కమెడియన్ వీర్ దాస్‌ను హోస్ట్‌గా పరిచయం చేసింది కూడా ఆమే కావడం విశేషం.ఇదిలా ఉండగా.. విజయ్ సేతుపతి కెరీర్ మరో కీలక మలుపు తీసుకుంది. ఆయన నటించిన బ్లాక్‌బస్టర్ థ్రిల్లర్ 'మహారాజ' (2024) చిత్రం ఇప్పుడు హాలీవుడ్‌లో రీమేక్ కానుంది. చైనాలో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద (దాదాపు రూ. 91.65 కోట్లు) భారీ విజయం సాధించి, ఓటీటీలోనూ మంచి ఆదరణ పొందింది.




ఈ విజయం తర్వాత ఓ ప్రముఖ హాలీవుడ్ ఏజెన్సీ రీమేక్ హక్కుల కోసం తమను సంప్రదించిందని నిర్మాత సుధన్ సుందరం తెలిపారు. ఈ విషయాన్ని ఆయన 'ది టైమ్స్ ఆఫ్ ఇండియా'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ధ్రువీకరించారు. "ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌ను ఓ ఏ-లిస్ట్ స్టార్‌తో సెట్ చేసే ప్రయత్నాల్లో ఉన్నారు. వచ్చే ఏడాది ఈ సినిమా సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉంది" అని ఆయన వివరించారు.సోషల్ మీడియాలో ఈ రీమేక్‌లో హాలీవుడ్ స్టార్ మాథ్యూ మెకనౌఘే నటించవచ్చని ఊహాగానాలు రాగా, దీనిపై సుధన్ స్పందిస్తూ.. ఏజెన్సీనే నటీనటుల వివరాలను అధికారికంగా ప్రకటిస్తుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం విజయ్ సేతుపతి, ప్రముఖ దర్శకుడు మణిరత్నం తెరకెక్కిస్తున్న 'ఇంజి వెల్లం' అనే రొమాంటిక్ డ్రామాలో సాయి పల్లవితో కలిసి నటిస్తున్నారు.

రజనీకాంత్ పుట్టినరోజు..

నెల రోజుల పాటు వేడుకలు జరపనున్న లారెన్స్


ప్రముఖ కొరియాగ్రాఫర్, నటుడు, దర్శకుడు, నిర్మాత రాఘవ లారెన్స్, సూపర్ స్టార్ రజినీకాంత్‌పై తనకున్న వీరాభిమానాన్ని మరోసారి వినూత్నంగా చాటుకున్నారు. ఈ ఏడాది తలైవా పుట్టినరోజును ఒక్కరోజు కాదు, ఏకంగా నెల రోజుల పాటు ఘనంగా జరపనున్నట్లు ప్రకటించారు. నవంబర్ 12 నుంచి రజినీకాంత్ 76వ పుట్టినరోజైన డిసెంబర్ 12 వరకు ఈ వేడుకలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.ఈ విషయాన్ని గురువారం తన సోషల్ మీడియా ఖాతాల ద్వారా లారెన్స్ వెల్లడించారు. "ఒక నెల. ఒకే వేడుక. ఒకే తలైవా!" అంటూ తన పోస్ట్‌ను ప్రారంభించారు. "75 ఏళ్ల వయసులో తలైవా ఇండస్ట్రీ హిట్ ఇవ్వడం చూసి ఒక అభిమానిగా నేను ఎంతో గర్వపడుతున్నాను. ఆయన 76వ పుట్టినరోజును, ఈ చారిత్రక విజయాన్ని కలిపి సెలబ్రేట్ చేయాలనుకుంటున్నాను. అందుకే నవంబర్



12 నుంచి డిసెంబర్ 12 వరకు ఈ వేడుకలు నిర్వహిస్తాం" అని లారెన్స్ పేర్కొన్నారు. ఈ వేడుకలకు రజినీకాంత్‌ను స్వయంగా ఆహ్వానించి, ఆయన ముందే నిర్వహించాలని తన కోరిక అని లారెన్స్ తెలిపారు. "కానీ, ఆయన వినయం, నిరాడంబరత నాకు తెలుసు. తన కోసం పెద్ద వేడుకలు జరుపుకోవడాన్ని ఆయన ఇష్టపడరు. అందుకే అభిమానులమైన మేమే ఆయనపై ఉన్న అపారమైన ప్రేమ, గౌరవంతో ఈ వేడుకలను మా పద్ధతిలో జరుపుతున్నాం" అని వివరించారు. ఈ చొరవ పూర్తిగా రజినీకాంత్‌పై తనకున్న ప్రేమతోనే తీసుకున్నానని లారెన్స్ స్పష్టం చేశారు. "చిన్నప్పటి నుంచి ఆయన్ను ఆరాధిస్తున్నాను. ఆయనే నాకు జీవితాన్ని ఇచ్చారు. ఈ పరిశ్రమలో నేను ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి కారణం తలైవాయే. ఆయన లాంటి మరో స్టార్ రాలేరు. ఆయన ప్రయాణం, పుట్టినరోజు ఘనంగా జరుపుకోవాలి" అని అన్నారు. ఈ వేడుకలను ఎలా ప్రత్యేకంగా జరపబోతున్నామో త్వరలోనే ప్రకటిస్తానని తెలిపారు. ఈ ఏడాది తలైవా అభిమానులందరికీ చిరస్మరణీయంగా నిలిచిపోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

రహస్యం బయటపెట్టిన భాగ్యశ్రీ..


ఆ టాలెంట్ కూడా ఉందా?



సినీ ఆడియన్స్ కలల రాకుమారిగా.. తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకుంది భాగ్యశ్రీ. అందం, అభినయంతో.. నటనతో ఆకట్టుకుంటున్న ఈ ముద్దుగుమ్మ తొలిసారి మిస్టర్ బచ్చన్ సినిమా ద్వారా రవితేజ సరసన హీరోయిన్గా నటించి తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ కింగ్డమ్ చిత్రంలో నటించి.. పర్వాలేదనిపించుకున్న ఈమె.. రామ్ పోతినేని సరసన ఆంధ్ర కింగ్ తాలూకా చిత్రంలో కూడా తన నటనతో ఆకట్టుకుంది. కానీ ఈమెకు మంచి గుర్తింపును అందించింది మాత్రం అఖిల్ లెనిన్ మూవీ అనే చెప్పాలి. ఏకంగా రూ.100 కోట్ల క్లబ్లో చేరి సంచలనం సృష్టించింది ఈ సినిమా. ఈ సినిమాతో భాగ్యశ్రీ కి మంచి పేరు రావడమే కాకుండా ఇతర భాషల్లో కూడా వరుసగా అవకాశాలు తలుపు తడుతున్నాయి. గ్లామర్ తో కట్టిపడేసిన భాగ్యశ్రీ బోర్సే.. ఇదిలా ఉండగా.. మరొకవైపు నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ ఫోటోలతో అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేసిన ఈమె.. మరోసారి మరో ఔట్ ఫిట్ తో ఆడియన్స్ ముందుకు వచ్చింది. ఈ గ్లామర్ ఫోజులతో పాటు తనలో దాగి ఉన్న రహస్యాన్ని కూడా అభిమానులతో పంచుకుంది భాగ్యశ్రీ. ముందుగా భాగ్యశ్రీ ధరించిన అవుట్ ఫిట్ విషయానికి వస్తే.. బ్లాక్ హాల్టర్ నెక్ మ్యాక్సీ డ్రెస్ ధరించింది. పొడవైన లాంగ్ మ్యాక్సీ డ్రెస్ కి మధ్యలో తెల్లటి జిగ్జాగ్ ఆకారంలో ఉండేలా కాంట్రాస్ట్ రిక్ రాక్ ట్రిమ్ డిజైన్ ను బోర్డర్ గా అమర్చారు. ఈ వెకేషన్ డ్రెస్ కి తగ్గట్టుగా మెడలో సన్నని లేయర్ బ్లాక్ అండ్ గోల్డ్ చౌకర్ నెక్లెస్ ను ధరించి తన క్యాజువల్ లుక్ ను ఆమె మరింత పర్ఫెక్ట్ గా మార్చుకుంది. కవయిత్రి కూడానా.. ఇక ఈ బ్లాక్ కలర్ అవుట్ ఫిట్ తో పాటు ఆమె పంచుకున్న రహస్యం అభిమానులను ఒకింత సర్ప్రైజ్ చేసిందని చెప్పాలి. భాగ్యశ్రీ తన అధికారిక ఇన్స్టాగ్రామ్ ద్వారా ఈ విధంగా క్యాప్షన్ జోడించింది. "ఒక రహస్యం బయటపెట్టే సమయం వచ్చింది. మీ అందరి నుండి నేను ఇన్ని రోజులు దాచిన ఈ రహస్యాన్ని ఇప్పుడు బయట పెట్టాల్సిన సమయం వచ్చిందని అనుకుంటున్నాను. నాలో నేను ఎప్పుడూ నాలోనే దాచుకున్న ఒక చిన్న భాగం కవిత్వం. నేను కవిత్వం రాస్తాను. నా స్నేహితుల ముందు నన్ను నేను గర్వంగా కవిని అని పిలుచుకుంటాను. జీవితంలోని కష్టకాలంలో సహజంగానే నాలో ఈ భాగాన్ని నేను కనుగొన్నాను కవిత్వం నాకు ప్రశాంతతను ఇచ్చింది.. రాయడం నాకు ప్రశాంతతను ఇచ్చింది. జీవితంలోని అందాలను కనుగొనేలా చేసింది. కవిత్వం రాసేటప్పుడు నన్ను నేను స్వేచ్ఛగా జీవించాలనుకుంటాను. ప్రపంచాన్ని మరిచిపోయి నా హృదయం చెప్పేది వింటూ.. నేను ఎవరో నాకు గుర్తుచేసే ఒక గొప్ప రహస్యం ఇది.. అందుకే బహుశా ఏదో ఒక రోజు ఈ కవయిత్రి తనలోని ఒక భాగాన్ని బయట ప్రపంచంలోకి విడుదల చేస్తుంది. ఏదో ఒక రోజు నేను బయటకు చెప్పలేని ఎన్నో మాటలను మీ ముందుకు తీసుకొస్తాను. అప్పటివరకు ఈ చిన్న కవయిత్రి ఒక వాగ్దానం కోరుతోంది. దయగా, సౌమ్యంగా ఉండమని.. కచ్చితంగా మీ ముందుకు నాలోని టాలెంట్ను తీసుకొస్తాను". అంటూ ఈమె చేసిన క్యాప్షన్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నటన, అందమే కాదు ఈమెలో ఒక కవయిత్రి కూడా దాగి ఉందా అంటూ నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు.

రెడ్ అవుట్‌ఫిట్‌లో స్టన్నింగ్ లుక్‌తో మెరిసిన పాలక్!

: ప్రముఖ నటి శ్వేతా తివారీ కూతురు పాలక్ తివారీ సోషల్ మీడియాలో ఎప్పుడూ ట్రెండింగ్‌లో ఉంటుంది. తాజాగా ఆమె షేర్ చేసిన రెడ్ కలర్ ట్రెడిషనల్ డ్రెస్ ఫోటోలు నెట్టింట విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఎంబ్రాయిడరీ బ్లౌజ్, ప్లీటెడ్ లెహెంగాలో ఆమె ప్రిన్సెస్ లా మెరిసిపోతోంది. గ్లామర్ లుక్స్‌తో పాటు ఆమె సినిమాల విశేషాలు ఇప్పుడు చూద్దాం. రెడ్ డ్రెస్‌లో అద్భుతమైన లుక్: తాజాగా పాలక్ తివారీ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఫోటోల్లో ఎంతో అందంగా కనిపించింది. బ్లూ, గోల్డ్ వర్క్ ఉన్న ఎంబ్రాయిడరీ రెడ్ బ్లౌజ్.. దానికి జోడీగా ఫ్లోయింగ్ ప్లీటెడ్ లెహెంగా ధరించింది. ఇక బ్యాక్‌గ్రౌండ్ రెడ్ లైటింగ్ మధ్య హెయిర్ లూప్‌గా వదిలేసి, సాఫ్ట్ మేకప్ వేసుకున్న ఆమె లుక్ అందరినీ కట్టిపడేస్తోంది. ఈ ఫొటోలకు కుర్రకారు నుంచి విపరీతంగా లైకులు వస్తున్నాయి.'బిజ్లీ బిజ్లీ'తో వచ్చిన క్రేజ్: 2021లో వచ్చిన 'బిజ్లీ బిజ్లీ' మ్యూజిక్ వీడియో పాలక్ కెరీర్‌ను ఒక్కసారిగా మార్చేసింది. ఆ సాంగ్‌తో దేశవ్యాప్తంగా విపరీతమైన గుర్తింపు తెచ్చుకున్న ఆమె, ఆ తర్వాత సినిమాల వైపు అడుగులు వేసింది. ఇక సల్మాన్ ఖాన్ సరసన 'కిసీ కా భాయ్ కిసీ కి జాన్' మూవీతో బాలీవుడ్ వెండితెరకు పరిచయమైంది. ప్రస్తుతం వరుస సినిమాలు, ఓటీటీ ప్రాజెక్ట్‌లతో ఫుల్ బిజీగా దూసుకుపోతోంది. డేటింగ్ రూమర్స్, బ్రేకప్ వార్తలు: సైఫ్ అలీ ఖాన్ కొడుకు ఇబ్రహీం అలీ ఖాన్‌తో పాలక్ తివారీ డేటింగ్‌లో ఉందంటూ గడిచిన మూడేళ్లుగా మీడియాలో రకరకాల వార్తలు చక్కర్లు కొట్టాయి. బాలీవుడ్ సర్కిల్స్‌లో వీరిద్దరి గురించిన చర్చ ఎప్పుడూ నడుస్తూనే ఉంటుంది. అయితే ఇటీవల వీరిద్దరి మధ్య బ్రేకప్ జరిగిందంటూ నెట్టింట ప్రచారం జరుగుతోంది. ఇక దీనిపై పాలక్ ఎప్పుడూ అధికారికంగా స్పందించలేదు. వరుసగా వస్తున్న ప్రాజెక్ట్‌లు: సినిమాల విషయానికి వస్తే, పాలక్ కెరీర్ చాలా జోరుగా సాగుతోంది. ఈ ఏడాది మే నెలలో 'లుఖ్మే' అనే మ్యూజిక్ యాక్షన్ డ్రామా సిరీస్‌తో ఓటీటీలోకి అడుగుపెట్టింది. అలాగే విశాల్ మిశ్రా దర్శకత్వంలో వస్తున్న 'రోసీ: ది సాఫ్రాన్ చాప్టర్' హారర్ థ్రిల్లర్‌లోనూ నటిస్తోంది. ఇక ఇవే కాకుండా విశాల్ జెత్వా సరసన మరో కొత్త ప్రాజెక్ట్‌ను కూడా తన ఖాతాలో వేసుకుంది. ఫ్యాషన్ అండ్ కెరీర్ బ్యాలెన్స్: గ్లామర్ ఫోటోషూట్లతో సోషల్ మీడియాలో ట్రెండ్ సృష్టిస్తూనే, మరోవైపు నటిగా నిలదొక్కుకోవడానికి పాలక్ గట్టిగానే ప్రయత్నిస్తోంది. కేవలం రూమర్లతో కాకుండా తన నటన, ప్రాజెక్ట్‌లతో యూత్‌లో మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంటోంది. ఇక రాబోయే రోజుల్లో ఆమె మరిన్ని హిట్లతో దూసుకుపోవటం ఖాయం.





సౌత్ నటిననే వివక్ష చూపారు

: కరణ్ జోహార్‌పై రెజీనా సంచలన ఆరోపణలు



ప్రముఖ నటి రెజీనా కసాండ్రా బాలీవుడ్‌పై, ముఖ్యంగా దర్శక నిర్మాత కరణ్ జోహార్‌కు చెందిన ధర్మ ప్రొడక్షన్స్‌పై సంచలన ఆరోపణలు చేశారు. తాను నటించిన 'కేసరి చాప్టర్ 2' సినిమా ప్రమోషన్లలో తనను ఉద్దేశపూర్వకంగా పక్కనపెట్టారని, దక్షిణాది నటిని కావడం వల్లే ఈ వివక్ష ఎదురైందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె వ్యాఖ్యలు భారత సినీ పరిశ్రమలో 'నార్త్ వర్సెస్ సౌత్' చర్చను మరోసారి రాజేశాయి.అక్షయ్ కుమార్ హీరోగా నటించిన 'కేసరి 2'లో ఆయన భార్యగా కీలక పాత్ర పోషించినప్పటికీ, ప్రమోషన్ల సమయంలో తన పేరును తొలగించారని రెజీనా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. "నాపై చిత్రీకరించిన పాటను విడుదల చేసి, సోషల్ మీడియాలో కనీసం ట్యాగ్ కూడా చేయలేదు. నేను సౌత్ ఇండియన్ నటిని కావడం వల్లే ఇలా చేశారా?" అని ఆమె ప్రశ్నించారు.ఇటీవల సౌత్ సినిమాలపై జాన్వీ కపూర్, రాధికా ఆప్టే చేసిన వ్యాఖ్యలపైనా ఆమె తీవ్రంగా స్పందించారు. ఉత్తరాది నటులు ఇలా బహిరంగంగా మాట్లాడటం వల్ల అనవసరంగా నార్త్-సౌత్ విభేదాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. "ఒకవేళ సౌత్ సినిమాలలో పనిచేయడం ఇబ్బందిగా అనిపిస్తే, ఆ ప్రాజెక్ట్‌ల నుంచి బయటకు వెళ్లిపోవాలి. అంతేకానీ తర్వాత దాని గురించి మాట్లాడటం సరికాదు" అని ఆమె సూటిగా అన్నారు.బాలీవుడ్‌లో తనకు ఎదురైన అనుభవాన్ని, తోటి నటుల వ్యాఖ్యలను ముడిపెడుతూ రెజీనా చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. అయితే, రెజీనా ఆరోపణలపై ఇప్పటివరకు ధర్మ ప్రొడక్షన్స్ గానీ, కరణ్ జోహార్ గానీ స్పందించలేదు.

కజకిస్థాన్‌కు చేరిన 'జనవరి 12 విడుదల'..

వెంకటేశ్, కల్యాణ్ రామ్‌పై భారీ యాక్షన్ సీక్వెన్స్



విక్టరీ వెంకటేశ్, నందమూరి కల్యాణ్ రామ్ ప్రధాన పాత్రల్లో, ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'జనవరి 12 విడుదల' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన తదుపరి షెడ్యూల్ కజకిస్థాన్‌లో ప్రారంభమైనట్లు చిత్ర నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ గురువారం అధికారికంగా ప్రకటించింది. ఈ షెడ్యూల్‌లో ఇద్దరు హీరోలపై ఒక పవర్‌ప్యాక్డ్ యాక్షన్ సీక్వెన్స్, ఒక అద్భుతమైన పాటను చిత్రీకరించనున్నట్లు తెలిపింది.చిత్ర యూనిట్ వర్గాల సమాచారం ప్రకారం, కజకిస్థాన్‌లోని సుందరమైన లొకేషన్లలో ఈ కీలక సన్నివేశాల చిత్రీకరణ జరుగుతోంది. ప్రముఖ స్టంట్ కొరియోగ్రాఫర్ రియల్ సతీష్ పర్యవేక్షణలో వెంకటేశ్, కల్యాణ్ రామ్‌లపై భారీ యాక్షన్ ఘట్టాలను చిత్రీకరిస్తున్నారు. దర్శకుడు అనిల్ రావిపూడి ఈ యాక్షన్ సీక్వెన్స్‌ను ప్రత్యేక శ్రద్ధతో రూపొందిస్తున్నారని, ఇది సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని చెబుతున్నారు. దీంతో పాటు, శేఖర్ మాస్టర్ నృత్య దర్శకత్వంలో ఇద్దరు హీరోలపై ఓ ప్రత్యేక గీతాన్ని కూడా ఇక్కడే చిత్రీకరించనున్నారు.కజకిస్థాన్ షెడ్యూల్‌కు ముందు, చిత్ర బృందం తమిళనాడులోని ఊటీ, కర్ణాటకలోని మైసూరులో కీలక సన్నివేశాలను పూర్తి చేసింది. మైసూరు షెడ్యూల్‌లో వెంకటేశ్, కల్యాణ్ రామ్‌లతో పాటు హీరోయిన్లు కీర్తి సురేశ్, కృతి శెట్టి కూడా పాల్గొన్నారు. అక్కడ బృందా మాస్టర్ కొరియోగ్రఫీలో ఒక పాటను చిత్రీకరించారు.ఇటీవలే ఈ చిత్రంలో వెంకటేశ్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఆయన చిత్ర పరిశ్రమలో 40 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా విడుదల చేసిన ఈ పోస్టర్‌లో, వెంకటేశ్ లెఫ్టినెంట్ కల్నల్ వెంకట్ రెడ్డి పాత్రలో కనిపించారు. కౌంటర్-టెర్రరిజం, హోస్టేజ్ నెగోషియేషన్ స్పెషలిస్ట్‌గా ఆయన పాత్ర ఉండబోతోందని మేకర్స్ తెలిపారు. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని సురేశ్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్ సమర్పిస్తున్నాయి. వెంకటేశ్ సరసన కీర్తి సురేశ్, కల్యాణ్ రామ్ సరసన కృతి శెట్టి హీరోయిన్లుగా నటిస్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తుండగా, సమీర్ రెడ్డి సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా 2027 జనవరి 12న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు.